
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Y. Sreedevi
Proprietor
9397171951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 147 | ది. 12-8-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 147 | Date : 12-8-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


# నాడు సేవ... నేడు లాభం

## -మళ్ళీ సంచలన వ్యాఖ్యలు చేసిన ఆర్ఎస్ఎస్ చీఫ్



**ఇండోర్,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.)బీజేపీకి మాతృసంస్థ అన్నది తెలిసిందే. ఆర్ఎస్ఎస్ ఇటీవల కాలంలో సంచలన వ్యాఖ్యలు చేస్తూ వస్తోంది. కేంద్రంలో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఎలాంటి తటపటాయింపు లేకుండా ఆర్ఎస్ఎస్ తాను అనుకున్నది కుండబద్దలు కొడుతూ వస్తోంది.అది బీజేపీకి ఇబ్బందికరంగా పరిణమిస్తోంది. అయినా ఆర్ఎస్ఎస్ తన వైఖరితోనే ముందుకు అలా సాగుతోంది.

**ఆ రెండు రంగాల మీద..** దేశంలో కీలకమైన రెండు రంగాలు వ్యాపారాత్మకం అయిపోయాయి అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్య వైద్యం సామాన్యుడికి దూరం అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఈ రెండు రంగాలు సామాన్యుడికి అత్యంత అవసరమని ఆయన అన్నారు. అయితే అవి ఇపుడు అందనంత దూరంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు.

**సేవలుగా ఉంటూనే అలా :** భారత దేశంలో ఈ వ్యవస్థలు గతంలో సేవా రంగంగా ఉండేవని ఆయన గుర్తు చేశారు. అయితే తదుపరి కాలంలో మాత్రం వ్యాపారమే ఇందులో కూడా ప్రవేశించిందని అన్నారు. ఆరోగ్య సమ్రక్షణ, అందరికీ విద్య అన్నది సామాన్యుడి నుంచి ఎందుకు దూరం అయ్యాయో తనకు అసలు అర్థం కావడం లేదని ఆయన కీలక వ్యాఖ్యలే చేశారు. ఈ వైఖరి ధోరణి మారాలని ఆయన అభిప్రాయపడ్డారు.

**కేంద్ర ప్రభుత్వం చూస్తే అలా :** బీజేపీ నాయకత్వంలో నడిచే కేంద్ర ప్రభుత్వం అయితే విద్య, వైద్య రంగాలు రెండూ సామాన్యులకు చేరువగా ఉన్నాయని చెబుతూ వస్తోంది. అందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులు ఇచ్చామని కూడా లెక్క చూపుతున్నారు. అలాగే జాతీయ విద్యా విధానం అని అనేక సంస్కరణలు తెచ్చామని చెబుతున్నారు. సామాన్యుడే తమ అజెండా అని కేంద్ర ప్రభుత్వం చెబుతూ వస్తోంది. మరి ఈ రెండు రంగాలే పేదలకు దూరం అని ఆర్ఎస్ఎస్ అంటోంది.


**పరోక్ష విమర్శలేనా :** కేంద్ర ప్రభుత్వం మీద ఆర్ ఎస్ ఎస్ చేసినవి పరోక్ష విమర్శలుగా చూడాలా..? అని చర్చ అయితే వస్తోంది. ఎందుకంటే దేశంలో కీలక రంగాలు రెండూ పేదలకు అందడం లేదు అన్నది చాలా తీవ్రమైన ఆరోపణగానే చూడాలని అంటున్నారు. జనరలైజ్ చేసి చూడాల్సిన అవసరం ఉన్నా కూడా అదే సమయంలో అధికారంలో ఎవరు ఉన్నారు అన్న చర్చ వస్తుందని అంటున్నారు. ఇక చూస్తే గతంలో కూడా ఏడున్నర పదుల వయసు దాటిన వారు తమ పదవులకు రాజకీయాలకు దూరంగా ఉండాలని ఆర్ ఎస్ ఎస్ కీలక సూచనలు చేసింది. ఇది బీజేపీని ఇబ్బందులు పెట్టింది. ఇపుడు చూస్తే ఈ వ్యాఖ్యల మీద కూడా చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది. మరి ఆర్ ఎస్ ఎస్ అధినాయకత్వం నుంచి మరెన్ని సంచలన వ్యాఖ్యలు వస్తాయో ఏమిటో ...చూడాలి.

# కార్గో హ్యాండ్లింగ్ కోసం లాజిస్టిక్స్ కార్పోరేషన్

## ఎకనమిక్ హబ్‌గా పోర్టులు-ఎయిర్ పోర్టులు

### పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సమీక్షలో సీఎం చంద్రబాబు

- సరుకు రవాణా మార్గాలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్
- షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు
- మరిన్ని పెట్టుబడుల కోసం మారిటైం పాలసీలో మార్పులు



**అమరావతి,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పోరేషన్ ద్వారానే నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిర్ పోర్టులు-పోర్టుల అభివృద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.."రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. ఆపరేషనల్గా ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టుల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేయాలి. దీనివల్ల కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. తద్వారా సంపద సృష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో..ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకోవాలి. ఇదే సమయంలో సరుకు రవాణపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్ కార్గో, ఇన్ ల్యాండ్, మారి టైమ్ కార్గోలకు ఏపీనే కేంద్రంగా ఉండాలి. తక్కువ వ్యయం అయ్యే మార్గం ద్వారా సరుకులను రవాణా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉత్తర-దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే ఏపీనే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే...అభివృద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. రోడ్లపై ఎక్కడా పాత్ హోల్స్ లేకుండా ఉండాలి. అలాగే ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్టివిటీ కూడా ఉంటే...రాష్ట్రం నుంచే సరుకు రవాణా ఎక్కువగా జరుగుతుంది. కేంద్రం వద్ద నేషనల్ హైవేలకు, రైల్వేలకు నిధుల కొరత లేదు. మనం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రతిపాదనలు పంపితే వాటిని ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి." అని చంద్రబాబు సూచించారు.

**మౌలిక సదుపాయాల చోదక శక్తిగా లాజిస్టిక్స్ కార్పోరేషన్..** "రాష్ట్రంలో వివిధ మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను సమర్థంగా నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి. పోర్టులు, ఎయిర్ పోర్టుల సమీపంలో శాటిలైట్ టౌన్ షిప్పుల అభివృద్ధికి అవసరమైన సంస్థలను గుర్తించి పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలి. లాజిస్టిక్ కార్పోరేషన్ అనేది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్ మాదిరిగా ఉండాలి. ఇదే తరహాలో 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసుకుంటున్న ఎంఎస్ఎంఈ పార్కుల వద్ద కూడా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేయాలి. కుప్పం, దగదర్తి విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలి. అనుకున్న సమయానికి భూసేకరణ పూర్తి చేసి పనులు మొదలు పెట్టాలి. ఈ ఎయిర్ పోర్టులను నేషనల్ హైవేలను కలిపేలా అంతర్గత రోడ్ల నిర్మాణం ఉండాలి. అవసరమైతే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా దీనిని చేపట్టాలి." అని సీఎం చెప్పారు.

**పెట్టుబడులను ఆకర్షించేందుకు మారిటైం పాలసీలో మార్పులు..** పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు వీలుగా మారిటైమ్ విధానంలో మార్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. పోర్టులు, టెర్మినల్స్, షిప్ బిల్డింగ్ యూనిట్లు, అంతర్గత జల రవాణా మార్గాలు, క్రూయిజ్ టెర్మినల్ల ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం అమలు చేస్తున్న షిప్ బిల్డింగ్ క్లస్టర్ స్కీం పాలసీకి అనుగుణంగా మారిటైం పాలసీలో మార్పులు చేసుకోవాలని అధికారులు చెప్పారు. ఈ మేరకు అవసరమైన మార్పులు చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. అలాగే షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం కోసం మచిలీపట్నం, మూలపేట, చినగంజాం వంటి ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ "రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ యూనిట్లు ఎన్ని చోట్ల ఏర్పాటు చేయడానికి అనువుగా ఉంటుందో చూడాలి. పోర్టుల నిర్మాణం, షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం చేసే సమయంలో స్థానిక మత్స్య కారులకు ఇబ్బంది లేకుండా చూడాలి. మత్స్య కారులకు సంబంధించిన పనిముట్లు, పరికరాలను పెట్టుకోవడానికి వీలు కల్పించేలా ఉండాలి. కంటైనర్ పోర్టుల ఏర్పాటు, అభివృద్ధి పై మీద మరింత దృష్టి పెట్టాలి. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల కంటైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయింది.

# ఉప రాష్ట్రపతి ఎన్నిక వేళ తెర పైకి వెంకయ్య

## మారుతున్న లెక్కలు..!!



**న్యూఢిల్లీ , ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఉపరాష్ట్రపతి ఎన్నిక వేళ ఢిల్లీ కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఉప రాష్ట్రపతి ఎన్నిక నోటిఫికేషన్ విడుదల అయింది. కొత్త ఉపరాష్ట్రపతితో పాటుగా బీజేపీ చీఫ్ ఖరారు పైన ప్రధాని మోదీ కసరత్తు చేస్తున్నారు. రేసులో పలువురు సీనియర్లు ఉన్నారు. కాగా, ఇదే సమయంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఢిల్లీలో కీలకంగా మారారు. ప్రధాని మోదీ తో సమావేశం అయ్యారు. ఆరెస్సెస్, బీజేపీ ముఖ్యులతోనూ మంత్రాంగం సాగింది. దీంతో.. కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి.

**ప్రధానితో భేటీ..** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఢిల్లీలో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఉపరాష్ట్రపతి, బీజేపీ జాతీయాధ్యక్షుడి ఎంపిక వేళ వెంకయ్య నాయుడు సమావేశాలు కీలకంగా మారుతున్నాయి. ప్రధాని మోదీ సహా పలువురు ఆర్ఎస్ఎస్, సంఘ్ పెద్దలను కలుసుకున్నారు. కొద్ది రోజులుగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ మధ్య జరుగుతున్న పరిణామాలు, దేశ రాజకీయాలు, ఉప రాష్ట్రపతి నియామకం ఇతర సంస్థాగత అంశాలపై నేతలు వెంకయ్య సలహాలను తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాని నివాసానికి వెళ్లిన వెంకయ్య దాదాపు 40 నిమిషాలపాటు ఏకాంతంగా చర్చలు జరిపారు. ట్రంప్ టారిఫ్ ల పట్ల స్వతంత్ర నిర్ణయం తీసుకోవాలని, ఆ దేశంతో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూనే మన ఆర్థిక, విదేశాంగ విధానం స్వతంత్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలన్న విషయంలో వెంకయ్య తన అభిప్రాయాలను వెల్లడించినట్లు సమాచారం.

**కీలక మంత్రాంగం..** అదే విధంగా బీజేపీ అధ్యక్షుడి నియామకం కూడా త్వరలో జరుగుతుందని మోదీ ఆయనకు చెప్పినట్లు తెలిసింది. ఇక, వెంకయ్య నాయుడు ఢిల్లీలోని దేశ బంధు గుప్త రోడ్‌లో నూతనంగా నిర్మించిన ఆర్ఎస్సెస్ కార్యాలయానికి వెళ్లారు. సంఘ్ నేతలతో పాటు పలువురు ప్రముఖులతో దాదాపు గంటకుపైగా ఏకాంతంగా చర్చలు జరిపారు.


**మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టు, విజయవాడ**

F.C.O.P. No. 1476/2023

Between :-
Shaik Farida Sultana ... Petitioner
And
Shaik Wajid ... Respondent

To
Respondent :
Shaik Wajid, S/o. Shaik Kalesha, Muslim, Aged about 41 Years, R/o.Bapuji Nagar, Near Municipal Park, Opp : Current Office, Udayagiri Road, Kavali-524201. Cell No. 8639670716.`

పై నెంబరు కేసులో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు వారి ద్వారా ఎన్నిపర్యాయములు నోటీసులు వంపించినా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 13-08-2025వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు ది. 13-08-2025 తేది ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టులో మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున కేసు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 13-08-2025**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**Badugu Murali Krishna**
Advocate for Petitioner
D.No. 4-4-1/14A, Besides Kali Krishna Bhagavaan Ashram, CVR Flyover Side Approch Road, Ramarajya Nagar Vijayawada-520 012. NTR Dist.
Cell No. 7702644227
11-08-2025


# రాహుల్ గాంధీ అరెస్ట్.. ఢిల్లీలో హైటెన్షన్

- ఈసీ కార్యాలయానికి కూటమి ఎంపీల ర్యాలీ
- అడ్డుకున్న పోలీసులు.. ఖర్గే, అఖిలేశ్ యాదవ్ సహా పలువురి అరెస్ట్
- ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు



**న్యూ ఢిల్లీ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** పార్లమెంట్ భవనం నుంచి సోమవారం ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సహా పలువురు కీలక నేతలను అరెస్టు చేశారు. ప్రత్యేక బస్సుల్లో వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టుల నేపథ్యంలో ఢిల్లీలో హైటెన్షన్ నెలకొంది.లోక్ సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఇండియా కూటమి నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ అవకతవకలపై చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెంచేందుకు ఈ రోజు విపక్ష కూటమి ఎంపీలంతా ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి మార్చ్ నిర్వహించేందుకు తలపెట్టగా అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌ను బ్లాక్ చేశారు. భేటీకి 30 మందికి అనుమతిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించగా.. అందరం కలిసే వెళతామని ఇండియా కూటమి ఎంపీలు పట్టుబట్టారు. పోలీసులు అడ్డుగా పెట్టిన బారికేడ్లు ఎక్కి అవతలకు దూకి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# జగన్ కే కాదు చంద్రబాబుకు పులివెందుల సవాల్



**కడప,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడి దాదాపు 14 నెలలు కావస్తోంది. గత ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో తిరుగులేని అధికారం చెలాయిస్తోంది. మరోవైపు విపక్ష వైసీపీ ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. ఇలాంటి సమయంలో ప్రతిపక్ష నేత, మాజీ సీఎం జగన్ సొంత ఇలాకాలో అనుకోకుండా వచ్చిన జడ్పీటీసీ ఉప ఎన్నిక అధికార, ప్రతిపక్షాలకు అగ్నిపరీక్ష మారింది. ఇద్దరు మాజీ ముఖ్యమంత్రుల సొంత అడ్డాలో గెలిచి తమ విజయం పరిపూర్ణమని చాటుకోవాలని అధికార పార్టీ తాపత్రయ పడుతుండగా, తమ కోటలో వేరొకరి చోటివ్వడం కుదరదని తేల్చిచెప్పడం మాజీ సీఎం జగన్మోహనరెడ్డిది అంటున్నారు. దీంతో ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబు, అటు ప్రతిపక్ష నేత జగన్ ఇద్దరూ పులివెందుల ఎన్నికను ఓ పరీక్షగా భావిస్తున్నారని అంటున్నారు.


**చూడటానికి పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక చాలా చిన్నదే..** కానీ, ఆ స్థానాన్ని కైవసం చేసుకోడానికి జరుగుతున్న రాజకీయ యుద్ధం మాత్రం కురుక్షేత్రాన్ని తలపిస్తోందని అంటున్నారు. నిజానికి రోడ్డు ప్రమాదంలో జడ్పీటీసీ మహేశ్వరరెడ్డి మరణించడంతో ఏర్పడిన ఖాళీకి ఎప్పుడో ఎన్నిక జరగాల్సి వుంది. 2022లోనే మహేశ్వర రెడ్డి మరణించగా, అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీ ఉప ఎన్నికను నిర్వహిస్తే ఇప్పుడు ఇంత రచ్చ జరిగేది కాదని అంటున్నారు. మరోవైపు ఇంకా ఏడాది మాత్రమే సమయం ఉన్నప్పటికీ ఎన్నిక నిర్వహించి వైసీపీకి ఆ పార్టీ అధినేత జగన్ కు చెమటలు పట్టించాలని టీడీపీ భావించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతితో పులివెందుల రంగంలోకి దిగింది. రాష్ట్రంలో అధికారం ఉన్న సమయంలో పులివెందులలో గెలవడం టీడీపీకి కూడా ప్రతిష్టాత్మకంగా మారింది.

**సొంత అడ్డాలో గెలవడం జగన్ కు ఎంత అవసరమో..** పులివెందులను కైవసం చేసుకోవడం టీడీపీకి, అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా అంతే అవసరంగా కనిపిస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. పులివెందులలో గెలిస్తే జగన్ ను ఆయన సొంత ఇలాకాలో దెబ్బ కొట్టామని, ఆయన గత ఎన్నికల ముందు పిలుపునిచ్చిన వైనాట్ 175 నినాదానికి ప్రతిగా వైనాట్ పులివెందులగా మార్చాలని టీడీపీ చాటుకోవాలని చూస్తోంది. అదేసమయంలో ఫలితం తారుమారు అయితే ఎంత అధికారం ఉన్నా, జగన్ కు ప్రజాబలం ఉందన్న విషయాన్ని అంగీకరించాల్సివస్తుందని అంటున్నారు. అటు జగన్ కూడా గెలిస్తే తన పరిపతికి వచ్చిన ముప్పేమీ లేదని చెప్పుకుంటారు. కానీ, ఓడితేనే ఆయన ఏ కారణం చెప్పగలరు? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అధికార పార్టీ బలప్రయోగం ద్వారా పులివెందులను చేజిక్కించుకుందని చెప్పినా, ఆ వాదనకు అంతగా బలం ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో పులివెందుల ఎన్నిక అధికార, విపక్షాలకు ముఖ్యంగా ఆయా పార్టీల అధినేతలకు పెద్ద చాలెంజ్ గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# హర్ దిల్ తిరంగా.. హర్ ఘర్ తిరంగా..

- దేశభక్తిని చాటిచెప్పేలా మువ్వన్నెల జెండా రెపరెపలు
- ప్రతి గుండె ఉప్పొంగేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు
- ఉత్సాహంగా పంద్రాగస్టు వేడుకలకు సన్నద్ధం
- సరిహద్దులో మన వీర సైనికుల త్యాగాలు చిరస్మరణీయం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ప్రతి మదిలో, ప్రతి ఇంటిపైనా దేశభక్తిని చాటిచెప్పేలా మువ్వన్నెల జెండా రెపరెపలాడుతోందని.. ప్రతి గుండె ఉప్పొంగేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ పంద్రాగస్టు వేడుకులకు సిద్ధమవుతున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం విజయవాడ ఓల్డ్ జీజీహెచ్ వద్ద జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో విజయవాడ నగరపాలక సంస్థ, రెవెన్యూ, పోలీస్, యువజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు వాకర్స్ క్లబ్ వంటి వివిధ అసోసియేషన్ల నుంచి పెద్దఎత్తున ప్రతినిధులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. బైక్, సైకిల్ ర్యాలీతో పాటు స్కేటింగ్ చేస్తూ చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. త్రివర్ణపతాకాలు చేతబూని భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం, ఓల్డ్ జీజీహెచ్ రహదారులు మార్మోగిపోయాయి. అమరవీరుల బలిదానం.. నేటి స్వేచ్ఛా భారతం, త్రివర్ణ పతాకం ఐకమత్యానికి సంకేతం నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సరిహద్దుల్లో మన వీర సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని.. ఆపరేషన్ సిందూర్ మన దేశ సత్తాను చాటిచెప్పిందని పేర్కొన్నారు. ఏదో ఒక రోజుకి పరిమితం కాకుండా ప్రతి హృదయమూ త్రివర్ణ పతాక ఐక్యతా స్ఫూర్తిని నింపుకొని ప్రతిరోజూ ముందడుగు వేయాలని, ప్రతిఒక్కరూ దేశ సమగ్రాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా వంటి గొప్ప కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తున్నందుకు గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.



**ఈ స్వేచ్ఛ.. ఎందరో మహనీయుల త్యాగ ఫలితం: సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు..** మనం నేడు అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలితమని.. మనకు స్వాతంత్ర్యం వచ్చాక ఎన్నో రంగాల్లో ముందుకెళ్లామని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. దేశమంటే మాతృమూర్తితో సమానమని.. దేశభక్తితో దేశాభివృద్ధికీ ప్రతిఒక్కరూ సమష్టిగా ముందడుగు వేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ప్రగతి పథంలో వడివడిగా ముందడుగు వేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని రాజశేఖరబాబు అన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, వీఎంసీ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రూ హెల్పింగ్ హాండ్స్ ఉపాధ్యక్షుడుగోగికర్ రోహిత్ కు "భారత సేవా రత్న పురస్కారం

### తెలంగాణ లో రక్తదాన యోధులు కొంతమందికి భారత సేవా రత్న పురస్కారాలు



హైదరాబాద్, ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) తాసుబెల్లి ఫౌండేషన్ మూడు దశాబ్దాలుగా వివిధ సేవా కార్యక్రమాలలో భాగంగా దేశవ్యాప్తంగా రక్తదాన సేవలు చేయడం విశేషం, ఈ నేపథ్యంలో సమాజ సేవలు చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ తాసుబెల్లి ఫౌండేషన్ వివిధ పేర్లతో జాతీయ సేవా పురస్కారాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రక్తదాన సేవలు చేస్తున్న కొంతమంది స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులను భారత సేవా రత్న పురస్కారం తో సత్కరించడం జరిగింది. గోగికర్ రోహిత్ చేస్తున్న సేవలకు గాను భారత సేవా రత్న బిరుదు లభించింది, ఈ సందర్భంగా తాసుబెల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శంకర్ నాయుడు మాట్లాడుతూ, తెలంగాణలో ట్రూ హెల్పింగ్ హాండ్స్ ఉపాధ్యక్షులు రోహిత్ చేస్తున్న సేవలు అద్భుతమని కొనియాడారు, ఈ కార్యక్రమం లో తాసుబెల్లి ఫౌండేషన్ ప్రతినిధులు, డా. సౌబిండి వెంకటలక్ష్మి, డా. సింగంపల్లి వెంకటరావు, తాసుబెల్లి ఫౌండేషన్ పాల్గొన్నారు....

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి, ఆగస్ట్ 11(వార్తాప్రభ):శ్రీ గోదా కృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు,ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని గోదా కృష్ణ ఫంక్షన్ హాల్ లో మిత్రుడు మహేష్ గౌడ్ ఆహ్వానం మేరకు కందుకూరి సత్యనారాయణ చారి, వెంకటలక్ష్మి దంపతుల కూతురు కావ్యశ్రీ, అల్లుడు రాజు వివాహ వేడుకలో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్,సీనియర్ జర్నలిస్టు రాజు యాదవ్,డాన్. వెంకటేష్,శేఖర్ గౌడ్,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

మార్చాల గ్రామంలో అభివృద్ధి జల్లు కురిపించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవం , రేషన్ కార్డులు పంపిణీ లో పాల్గొన్న ఎమ్మెల్యే.





ఎల్బీనగర్:ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అభివృద్ధి పనుల పునాది వేశారు. రూ.20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని ప్రారంభించారు. రూ.13.5 లక్షలతో జడ్పిహెచ్ఎస్ స్కూల్ సైన్స్ ల్యాబ్ అదనపు భవనానికి శంకుస్థాపన చేశారు. 10 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. 2 లక్షలతో ఐమాక్స్ లైట్‌ను ప్రారంభించారు. పాత గ్రామపంచాయతీ వద్ద కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి కోసం కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.





# రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసిన హైకోర్టు

హైదరాబాద్:ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**రేవంత్‌రెడ్డిపై కేసు దాఖలు చేసిన పిటిషనర్‌కు సుప్రీం అక్షింతలు**

రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# శ్రావణ సోమవారం శివాలయాల్లో ప్రత్యేక పూజలు!!

● రామగుండం ప్రజా పాలనలో ఆరు కాలాలపాటు ఫరిడవిల్లాలి ● ఎమ్మెల్యే అభివృద్ధి సంకల్ప దీక్షకు ప్రజాబలం తోడవ్వాలి ● కాంగ్రెస్ సీనియర్ మహిళా నేత మనాలి ఠాకూర్





పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 11 (వార్త్రాప్రభ ప్రతినిధి) కాంగ్రెస్ సీనియర్ మహిళా నేత మనాలి ఠాకూర్ శ్రావణ సోమవారం సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని వివిధ శివాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగాలకు పసుపు కుంకుమ, క్షీరాభిషేకం, జల పుష్పాభిషేకం నిర్వహించి హెూమం చేశారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.....రామగుండం ప్రజా పాలనలో ఆరు కాలాలపాటు ఫరిడవిల్లాలి అని అన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివృద్ధి సంకల్ప దీక్షకు ప్రజాబలం తోడవ్వాలి అని కోరారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలి అని వారి ప్రజా సంక్షేమం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బాధ్యత అని తెలిపారు.

### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో

# కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

*పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ*



శేరిలింగంపల్లి,ఆగష్టు 11 (వార్తాప్రభ)శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ.15 కోట్ల 83 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన వెంకట్ రెడ్డి కాలనీ, బృందావనం కాలనీ,పాపిరెడ్డి నగర్,సుదర్శన్ నగర్ కాలనీ,భాగ్య లక్ష్మి నగర్ ఫేస్-2,శిల్పా గార్డెన్స్,వెంకటేశ్వర కాలనీ, సెంట్రల్ పార్క్ ఫేస్ -2, కామ్లెట్ కాలనీ,మారుతీ నగర్,సీఎంసీ లేఔట్,ఇందిరానగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల పనులకు కల్వెర్ట్,బాక్స్ డ్రైన్ మరియు ఆర్ సీసీ బాక్స్ డ్రైన్ పనులకు పిఏసీ ఛైర్మెన్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ,శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,వార్డ్ మెంబర్ రాంబాబు, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాము,ప్రెసిడెంట్ రవి యాదవ్,గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ రవి యాదవ్,గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్,సుదర్శన్ నగర్ కాలనీ యూత్ ప్రెసిడెంట్ రమేష్,ఇందిరానగర్ కాలనీ ప్రెసిడెంట్ అఫ్జల్ తదితర కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్లు మెంబర్లు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న టి. రమేష్






కుత్బుల్లాపూర్ ఆగస్టు 11, (వార్త్రాప్రభ) : హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ కమిటీ ఆధ్వర్యంలో అందించే ప్రతిభ పురాస్కారాలలో సోషల్ సర్వీస్ విభాగంలో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ టి రమేష్ కు లభించింది. ఆదివారం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మానేపల్లి జ్యువెలర్స్ అధినేత, స్వర్ణగిరి దేవాలయము వ్యవస్థాపకుడు అయినా మానేపల్లి రామారావు, తెలంగాణ ఆర్య వైశ్య ఫెడరేషన్ ఛైర్మెన్ కల్వ సుజాత తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈ అవార్డు ను అందజేశారు. గత 30 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై, ఆధ్వవిధంగా జర్నలిస్తుల సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. నాటి ఉమ్మడి నల్లగొండ నేడు యాదాద్రి జిల్లలో వార్త, ఆంధ్రజ్యోతి పత్రికలో పనిచేశారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న టి రమేష్ కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు అయనను అభినందించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జీడీమెట్ల సి ఐ జి మల్లేష్ లు జర్నలిస్ట్ టి రమేష్ ను అభినదించారు.

# రేపు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రూ.32 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.



ఎల్బీనగర్:ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి):ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకం కింద రూ.32 కోట్లతో పలు వార్డులలో ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులు, పైప్‌లైన్ నిర్మాణాలకు రేపు (ఆగస్టు 12) ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 10:30కి ముర్తూజపల్లి, 11:00కి నుగల బండ, 11:20కి గుర్రంగుట్ట,11:40కి జంఘూరెడ్డిపల్లి, 12:00కి %వీణూ% కార్యాలయం వద్ద కార్యక్రమాలు జరగనున్నాయి.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మీడియా మిత్రులు హాజరుకావాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శేఖర్ విజ్ఞప్తి చేశారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## బాలవికాస్ పార్థి యాత్రలో మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ ప్రేరణాత్మక సందేశం



హైదరాబాద్ ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి): శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ రాష్ట్ర విద్యా విభాగం ఆధ్వర్యంలో జరిగిన బాలవికాస్ పార్థి యాత్రలో భాగంగా, పూర్ణచంద్ర సభా మంటపంలో బాలవికాస్ చిన్నారులు, గురువులు, తల్లిదండ్రులు, సంస్థ బాధ్యులకు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ హాజరై ప్రేరణాత్మక సందేశం అందించారు. తన ప్రసంగంలో, పిల్లలకు ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు స్పష్టమైన మార్గదర్శనం చేస్తూ తల్లిదండ్రులు, గురువుల మహత్తును హృద్యంగా వివరించారు. స్వామివారి అపారమైన ఆశీస్సులు అందరికీ కురవాలని, బాలవికాస్ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి బాలవికాస్ చిన్నారులపై ఉన్న తన ప్రేమతో విచ్చేసిన రత్నాకర్ కి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ మొదటి ప్రాధాన్యత యువత గెలుపు!!

● పట్టుదలతో సాధన చేస్తే లక్షం సిద్ధి
● దేశం, రాష్ట్రం అభివృద్ధి కోసం యువత ఎఫోర్ట్స్ పెట్టాలి
● రాజీవ్ గాంధీ అభయహస్తం "యంగ్ టాలెంట్స్"కి వరం ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 11 (వార్తాప్రభ ప్రతినిధి)కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత యువత గెలుపు కోసం చేయూత అందించడమే అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ "ప్రజా భవన్"లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ అభయ హస్తం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డిలతో అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా సెలెక్ట్ అయిన సివిల్స్ అభ్యర్థులకు 1 లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. యువత పట్టుదలతో సాధన చేస్తే లక్షం సిద్ధిస్తుంది అని తెలిపారు. సివిల్స్ పరీక్షల కోసం అహర్నిశలు పాటుపడే యువతకు ఆర్థిక తోడ్పాటు అందించడమే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. సింగరేణి సంస్థ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని ఈ అవకాశాన్ని యంగ్ టాలెంట్స్ వినియోగించుకోవాలి అని సూచించారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి కోసం యువత ఎఫోర్ట్స్ పెట్టాలి అని కోరారు.

## ప్రమాదం తనిఖీలు చర్యలు!!



పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 11 (వార్తాప్రభ ప్రతినిధి)గోదావరిఖని లక్ష్మీ నగర్ లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం దృష్ట్యా గోదావరిఖని ఒకటవ పట్టణ పోలీసులు సోమవారం గ్యాస్ సిలిండర్లు, రిపేర్ షాప్ లలో తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో షాపు యజమానులు గ్యాస్ రీ ఫిల్లింగ్ చేస్తున్నట్లు నిర్ధారణకు వచ్చి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు. గ్యాస్ రీ ఫిల్లింగ్ చేయడం చట్టరీత్యా నేరమని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ప్రకటనలో ఇటువంటి షాపు యజమానులకు హెచ్చరికలు చేశారు.

# ఎడిటోరియల్

## జగన్ కే కాదు చంద్రబాబుకు పులివెందుల సవాల్

ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడి దాదాపు 14 నెలలు కావస్తోంది. గత ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో తిరుగులేని అధికారం చెలాయిస్తోంది. మరోవైపు విపక్ష వైసీపీ ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. ఇలాంటి సమయంలో ప్రతిపక్ష నేత, మాజీ సీఎం జగన్ సొంత ఇలాకాలో అనుకోకుండా వచ్చిన జడ్పీటీసీ ఉప ఎన్నిక అధికార, ప్రతిపక్షాలకు అగ్నిపరీక్ష మారింది. ఇద్దరు మాజీ ముఖ్యమంత్రుల సొంత అడ్డాలో గెలిచి తమ విజయం పరిపూర్ణమని చాటుకోవాలని అధికార పార్టీ తాపత్రయ పడుతుండగా, తమ కోటలో వేరొకరి చోటివ్వడం కుదరదని తేల్చిచెప్పడం మాజీ సీఎం జగన్మోహనరెడ్డిది అంటున్నారు. దీంతో ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబు, అటు ప్రతిపక్ష నేత జగన్ ఇద్దరూ పులివెందుల ఎన్నికను ఓ పరీక్షగా భావిస్తున్నారని అంటున్నారు. . చూడటానికి పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక చాలా చిన్నదే.. కానీ, ఆ స్థానాన్ని కైవసం చేసుకోడానికి జరుగుతున్న రాజకీయ యుద్ధం మాత్రం కురుక్షేత్రాన్ని తలపిస్తోందని అంటున్నారు. నిజానికి రోడ్డు ప్రమాదంలో జడ్పీటీసీ మహేశ్వరరెడ్డి మరణించడంతో ఏర్పడిన ఖాళీకి ఎప్పుడో ఎన్నిక జరగాల్సి వుంది. 2022లోనే మహేశ్వర రెడ్డి మరణించగా, అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీ ఉప ఎన్నికను నిర్వహిస్తే ఇప్పుడు ఇంత రచ్చ జరిగేది కాదని అంటున్నారు. మరోవైపు ఇంకా ఏడాది మాత్రమే సమయం ఉన్నప్పటికీ ఎన్నిక నిర్వహించి వైసీపీకి ఆ పార్టీ అధినేత జగన్ కు చెమటలు పట్టించాలని టీడీపీ భావించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతితో పులివెందుల రంగంలోకి దిగింది. రాష్ట్రంలో అధికారం ఉన్న సమయంలో పులివెందులలో గెలవడం టీడీపీకి కూడా ప్రతిష్టాత్మకంగా మారింది. . సొంత అడ్డాలో గెలవడం జగన్ కు ఎంత అవసరమో.. పులివెందులను కైవసం చేసుకోవడం టీడీపీకి, అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా అంతే అవసరంగా కనిపిస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. పులివెందులలో గెలిస్తే జగన్ ను ఆయన సొంత ఇలాకాలో దెబ్బ కొట్టామని, ఆయన గత ఎన్నికల ముందు పిలుపునిచ్చిన వైనాట్ 175 నినాదానికి ప్రతిగా వైనాట్ పులివెందులగా మార్చాలని టీడీపీ చాటుకోవాలని చూస్తోంది. అదేసమయంలో ఫలితం తారుమారు అయితే ఎంత అధికారం ఉన్నా, జగన్ కు ప్రజాబలం ఉందన్న విషయాన్ని అంగీకరించాల్సివస్తుందని అంటున్నారు. అటు జగన్ కూడా గెలిస్తే తన పరిపతికి వచ్చిన ముప్పేమీ లేదని చెప్పుకుంటారు. కానీ, ఓడితేనే ఆయన ఏ కారణం చెప్పగలరు? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అధికార పార్టీ బలప్రయోగం ద్వారా పులివెందులను చేజిక్కించుకుందని చెప్పినా, ఆ వాదనకు అంతగా బలం ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో పులివెందుల ఎన్నిక అధికార, విపక్షాలకు ముఖ్యంగా ఆయా పార్టీల అధినేతలకు పెద్ద చాలెంజ్ గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## రోడ్డు ప్రమాద బాధితునికి మెరుగైన వైద్యం కోసం రూ 6 లక్షలు ఎల్ ఓ సీ అందజేత

### కూటమి నేతలతో కలిసి అందజేసిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



విజయవాడ పశ్చిమ ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి ను సోమవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి అందజేశారు. 47వ డివిజన్ కే ఎల్ రావు నగర్ కు చెందిన ఇమ్మంది వెంకటేశ్వరరావు (51) రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో డివిజన్ టీడీపీ అధ్యక్షులు నాగోతి రామారావు ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 6 లక్షల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతలు యేదుపాటి రామయ్య, బుదాల నంద కుమారి, భాను, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు కొల్లి దుర్గారావు, సప్పా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కన్నవారి హితవు



కష్టమైన సమయాన
నిబ్బరమే ఉండాలి
సూర్యునిలా హృదయాన
వెలుగులు విరజిమ్మాలి
ఒడిదుడుకులు జీవితాన
గుండె దిటువు కావాలి
ఈ సభ్య సమాజాన
గెలుపు బాట నడవాలి
దేవుడిచ్చిన వదనాన
చిరునవ్వులు వెలగాలి
అందరున్న సదనాన
ఆనందం పొంగాలి
ఆ విశాల గగనాన
వేగు చుక్కయి పొడవాలి
పదిమంది మనసులోన
పదిలంగా నిలవాలి

**గద్వాల సోమన్న,**
9966414580.

# వీఆర్ఏలకు కనీస వేతనం 26000 ఇవ్వాలి

### నెల్లూరు జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు వి.లచ్చయ్య



**చేజర్ల ఆగస్టు 11 (వార్తాప్రభ)** చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు వి.లచ్చయ్య ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో వి.లచ్చయ్య మాట్లాడుతూ వీఆర్ఏలకు కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని అలాగే పేస్కేల్ అమలు చేయాలని నామినీగా పనిచేస్తున్న వీఆర్ఏలను వీఆర్ఏలుగా గుర్తించాలని అలాగే తహసీల్దారు ఆఫీస్ లో ఖాళీగా ఉన్న అటెండర్ నైట్ వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని వీఆర్ఏల జీవో 847 ప్రకారం వీఆర్ఏలకు ప్రమోషన్స్ ఇవ్వాలని వారు ఈ సందర్భంగా చేజర్ల తహసీల్దారు వారికి వినతి పత్రం అందజేయడం జరిగినది. అలాగే చేజర్ల మండలంలో వీఆర్ఏల నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కమిటీలో ఎస్.కె మీరా పాచ్చ గౌరవ అధ్యక్షులు అలాగే మండల రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులుగా ఎల్లంటి వెంకటేష్ ఉపాధ్యక్షులు అరుణమ్మ ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేష్ సహాయ కార్యదర్శి ఎం హరిబాబు ట్రెజరీ పి అంజయ్య లను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం నారాయణ జిల్లా సహాయ కార్యదర్శి వై బాలు పాల్గొనడం జరిగినది.

# కోటపాటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, కోటపాటి, ఇరిగినేని, దారపనేని, బైరెడ్డి, గుర్రం





**కనిగిరి ఆగస్టు 11 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం బొట్లగూడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి నరసింహారావు శ్రీమతి వెంకట రమాదేవి దంపతుల జేష్ఠ పుత్రుడు చిరంజీవి లోకేష్, పీసీ పల్లి మండలం పిసి పల్లి గ్రామ వాస్తవ్యులు వీరపనేని చెన్నారావు, శ్రీమతి రమణమ్మ దంపతుల ఏకైక కుమార్తె అనూష వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని పువ్వాడి కన్వెన్షన్ హాలులో ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి నాయకులు ఇరిగినేని రవీంద్రబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మోపాడు టిడిపి నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో అడుసుమల్లి నరసింహారావు, యోగానంద్, దేవరపు మాల్యాద్రి,మోపాడు రిజర్వాయర్ నీటి సంఘం చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ మోరు బోయిన నరసింహారావు, బొట్లగూడూరు మాజీ సర్పంచులు మాలకొండ రాయుడు, విశాలమ్మ, మోపాడు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిద్దయ్య యాదవ్, డాక్టర్ కోటపాటి చంద్రశేఖర్ ,దారపనేని సుబ్బారావు, యరసింగు రాయుడు, డీఎంకే రాయుడు (చినరాయుడు) అనపర్తి వెంకటేశ్వర్లు, కమ్మ లక్ష్మయ్య చౌదరి, అనపర్తి శశి, రాయవరపు శ్రీకాంత్, పాలపర్తి వెంకటేశ్వర్లు, కోట చిన్న వెంకటేశ్వర్లు, కౌలూరి ఖాజా రహమతుల్లా, తడికమల్ల సుబ్బారావు, కోటపాటి వారి బంధుమిత్రులు, వీరపనేని వారి బంధుమిత్రులు, దేవరపు వారి బంధుమిత్రులు, కమ్మవారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

# మాధవ్ నేతృత్వంలో బీజేపీ బలోపేతం

### ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీ .వీ .ఎన్ మాధవ్ నేతృత్వంలో బీజేపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు .ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీ. వీ. ఎన్ మాధవ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.. ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో కొత్తపేట శ్రీనివాస్ మహల్ సెంటర్ లో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని బీజేపీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు.. మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఏపీలో బీజేపీ బలోపేతంపై, ప్రణాళికతో కూడిన రోడ్ మ్యాప్ ను మాధవ్ సిద్ధం చేశారని తెలిపారు. పార్టీలో క్రమశిక్షణతో , కష్టపడి పనిచేసి ఏపీ బీజేపీ అధ్యక్ష పదవిని చేపట్టే స్థాయికి మాధవ్ ఎదిగారన్నారు. ఆయన నేతృత్వంలో బీజేపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని అడ్డురి శ్రీరామ్ తెలిపారు .ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ,కొత్తపేట మండల అధ్యక్షులు మోరం సత్యసాయి ప్రసాద్, కె హరినారాయణ, అడ్డూరి ఆకాష్,మహదేవ్ సురేష్,పస్పులేటి శివ,నవీన్, ప్రసాద్, కాకర శ్రీనివాసరావు, పోలవరపు దుర్గారావు, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, దేవిన హరిప్రసాద్, పచ్చిపులుసు శివప్రసాద్, యలకల అనిల్, పగడాల కృష్ణ, బెన్నా భక్తుల సోమేశ్వరరావు, కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు, నాళం ఠాకూర్, నున్న కృష్ణ,వేరుకొండ ఉమాకాంత్, కుంభ రమేష్, బెవరమురళి తదితరులు పాల్గొన్నారు..

# మొక్కలు.. భావితరాలకు కానుకలు






**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 11:(వార్తా ప్రభ ప్రతినిధి)**మనిషికి ప్రాణాధారమైన ఆక్సిజన్ ను అందించే మొక్కలు నాటడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు భావితరానికి మనం అందించే కానుకలు అని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. సుప్రసిద్ధ సామాజిక సేవకుడు, కలాం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పిడికిటి భూపాల్ పుట్టినరోజు సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్. మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యాన సోమవారం కళాశాలలో 400 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భూమి మనకు అందించే వరాల్లో మొక్కలు అత్యంత ప్రధానమైనవన్నారు. అనాలోచితంగా మానవ సమాజం చేస్తున్న మొక్కల నరికివేత కారణంగా ప్రకృతిలో అసమతౌల్యం ఏర్పడుతోందన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ ఇవాళ మనం నాటే మొక్క వందలాది ప్రాణాలకు శ్వాస ఇస్తుందన్నారు. మొక్క పెంచడం అంటే భవిష్యత్తుకు భరోసా ఇవ్వటమే అన్నారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పిడికిటి భూపాల్ సౌజన్యంతో కళాశాల ఉద్యానవనంలో 400 మొక్కలు నాటారు. దాదాపు 250 మంది విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసారు. భూపాల్ ను కళాశాల ఘనంగా సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డి.పవన్, ఎం.శాంతిబాబు, ఎం.జయవర్ధన్, ఎన్.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ కి మిల్క్ ఫ్యాక్టరీలో అభినందనలు


### ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు కృష్ణా మిల్క్ యూనియన్ వెన్ను దన్నుగా ఉంటుంది

### కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ ని సోమవారం ఉదయం అభినందించారు. ఇటీవల దక్షిణ కొరియాలో నిర్వహించిన 20వ ఆసియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో వివిధ విభాగాల్లో ఒక స్వర్ణం, రెండు రజత పతకాలు సాధించి రాష్ట్రం కు , దేశానికి గర్వకారణమైన స్కేటింగ్ క్రీడాకారుడు పడిగ తేజేష్‌ను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు , మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ, “తేజేష్ క్రీడా ప్రస్థానం మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, భవిష్యత్తులో ప్రపంచ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి మన రాష్ట్రం, దేశానికి గర్వకారణంగా నిలవాలి” అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ బాల్యం నుంచి క్రీడలు వైపు ప్రోత్సహించి గొప్ప క్రీడాకారుడిగా తీర్చిదిద్దు తున్న తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే పాడి పరిశ్రమ మూలమైన పాడి రైతులు, వినియోగదారుల కుటుంబాలనుండి ఆణిముత్యం లాంటి క్రీడాకారులను తమ యూనియన్ ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. అలాగే, పడిగ తేజేష్ మాట్లాడుతూ, “తనకు స్పాన్సర్ చేసి ప్రోత్సాహం అందించిన కృష్ణా మిల్క్ యూనియన్‌కి, చైర్మన్ చలసాని ఆంజనేయులు కి ప్రత్యేక కృతజ్ఞతలు” తెలిపారు.

## మెడ బలిమి, పెనుమాల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, కోటపాటి, ఇరిగినేని, దారపనేని, బైరెడ్డి, గుర్రం



**కనిగిరి ఆగస్టు 11 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోట్రావులపాడు గ్రామ వాస్తవ్యులు మెడ బలిమి ముసలయ్య శ్రీమతి నాగార్జున మ్మ దంపతుల కనిష్ట పుత్రిక జయశ్రీ, మోట్రావులపాడు గ్రామ వాస్తవ్యులు పెనుమాల గురవయ్య, శ్రీమతి రాములమ్మ దంపతుల కుమారుడు చిరంజీవి లక్ష్మీనారాయణ ల వివాహ వేడుకలు ఆదివారం రాత్రి మోట్రావులపాడు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి నాయకులు ఇరిగినేని రవీంద్రబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు,మోపాడు టిడిపి నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో పాలపర్తి వెంకటేశ్వర్లు, పామూరు పట్టణ యూనిట్ ఇంచార్జ్ షేక్ గౌస్ బాషా, మాజీ జెడ్పిటిసి మెడబలిమి గురువయ్య, మెడబలిమి వెంకట్రావు, పామూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లా, తడిక మల్ల సుబ్బారావు, కౌలూరి ఖాజా రహమతుల్లా, మెడబలిమి వారి కుటుంబ సభ్యులు, పెనుమాల వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.


## దీర్ఘకాలిక వ్యాధుల పై ప్రజలలో అవగాహన కల్పించాలి.



**మచిలీపట్నం ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి విద్యార్థి రక్త దాతలు అవ్వండి అని జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ పి.బి సాల్మన్ రాజు అన్నారు. స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో సోమవారం రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోవిడ్ తరువాత హెచ్ఐవి కేసులు పెరుగుతున్నాయి అని ఇవి తగ్గించాలి అంటే ప్రజల్లో ప్రతి విద్యార్థి చైతన్యం తీసుకునిరావాలి అన్నారు. ప్రిన్సిపాల్ పి లక్ష్మి మాట్లాడుతూ రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక జబ్బులు రాకుండా త్వరలో కొన్ని కార్యక్రమాలు చెప్పడతామని అన్నారు. ఈ పోటీలలో రుద్రపాక ప్రభుత్వ కళాశాల ప్రథమ స్థానం, ఆకునూరు ప్రభుత్వ కళాశాల ద్వితీయ స్థానం ,అవనిగడ్డ ప్రభుత్వ కళాశాల తృతీయ స్థానం సాధించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాథ్ బాబు ,జిల్లా నూక్లియర్ మెడికల్ అధికారి డాక్టర్ వేణు గోపాల్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎల్ మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకింగ్ ఓటీపీ మోసాలపై అప్రమత్తంగా ఉండండి,

### సైబర్ మోసాల బారిన పడకండి .....జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు.




**మచిలీపట్నం ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోజు రోజుకి నూతన ఆలోచనతో వినూత్న పద్ధతులతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. వీటి పట్ల అప్రమత్తంగా లేకుంటే భారీ మొత్తంలో నగదు కోల్పోవాల్సి వస్తుందని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు తెలియజేశారు. బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన ఓటీపీ (వన్ టైం పాస్వర్డ్), పిన్ నంబర్లు, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత రహస్య వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు అని అన్నారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకు సిబ్బంది, లాటరీ సంస్థలు లేదా ఇతర మోసపూరిత వ్యక్తులుగా నటించి ఫోన్, మెసేజ్, ఈమెయిల్ ద్వారా ఈ వివరాలను అడగవచ్చు అని తెలిపారు. బ్యాంకులు ఎప్పటికీ ఓటీపీని అడగవు. కాబట్టి ఇలాంటి కాల్స్, మెసేజెస్, ఈమెయిల్స్‌కి లోనుకాకండి. ఓటీపీ పంచుకోవడం వలన మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బులు మాయమయ్యే అవకాశం ఉంటుంది జాగ్రత్త పాటించాలని తెలియపరిచారు. మోసం జరిగితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ ఈ సందేశాన్ని గమనించి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త తో అప్రమత్తం గా ఉండాలని సూచించారు.

# ప్రతి ఇంటిపై జాతీయ పతాకం రెపరెపలాడాలి

## - డిఆర్ఓ చంద్రశేఖర రావు.

**మచిలీపట్నం ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో ప్రతి ఇంటి పై జాతీయ పతాకం ఎగరవేయాలని స్వదేశీ ఉత్పత్తుల తయారీతో పాటు కొనుగోళ్లు ప్రోత్సహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు ప్రజలకు పిలుపునిచ్చారు.రానున్న స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం హర్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరం నుండి రహదారులు భవనాల అతిథి గృహం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు అటునుండి మరల కలెక్టరేట్ కు జాతీయ పతాకం చేతబూని జిల్లా అధికారులు, ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ ఉద్యోగులు ముందుకు కదిలారు. అనంతరం డిఆర్ఓ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున జాతీయ పతాకంతో ర్యాలీలు నిర్వహించి, సెల్ఫీలు తీసుకొని అందుకు సంబంధించిన ఫోటోలను సంబంధిత పోర్టల్ లో నేరుగా అప్లోడ్ చేయడం గానీ లేదా పర్యాటకశాఖ అధికారికి పంపడం కానీ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలను ఆగస్టు ఈనెల 15 తేదీ స్వాతంత్ర్య దినోత్సవం వరకు కొనసాగించాలన్నారు.జిల్లాలోని అన్ని పరిశ్రమలు,




పార్కుల వద్ద, కర్మాగారాలు, మాల్స్, వ్యాపార సంస్థలపై జాతీయ పతాకం ఎగురవేయాలన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయంలో జాతీయ పతాకం ఎగురవేసి విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ లు తదితర పోటీలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమాలను సంబంధిత అధికారులకు సజావుగా నిర్వహించాలని సూచించామన్నారు.అంతేకాకుండా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి సెల్ఫీలు తీసికొని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేస్తే కేంద్ర ప్రభుత్వం నుండి ధ్రువీకరణ పత్రం జారీ అవుతుందన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ వస్తువుల తయారీని వాటి అమ్మకాలను ప్రోత్సహించాల్సి ఉందని, స్వయం సహాయక సంఘాల మహిళలు ముఖ్యంగా చొరవ చూపాలన్నారు.తద్వారా మనకు అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని, స్వదేశీ తయారీదారులకు మద్దతు ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలందరూ విరివిగా భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, జిల్లా పర్యాటక అధికారి రామ లక్ష్మణ్ ,డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, డి ఆర్ డి ఏ, డ్వామాపిడి లు హరిహరనాద్ శివప్రసాద్, సమాచార పౌర సంబంధాల శాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర ప్రసాద్, పశుసంవర్ధక అధికారి చిన్న నర్సింహులు, పంచాయతీరాజ్ ఎస్ఇ రమణ రావు, ఉపాధి కల్పనాధికారి విక్టర్ బాబు, బిసి కార్పొరేషన్ రాజేంద్ర బాబు, వృద్ధ జనులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, జి ఎస్ డబ్ల్యూ ఎస్ జిల్లా సమన్వయకర్త రవికాంత్ తదితర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం కొండపల్లిలో హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి లో జరిగింది. కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ఉన్న గ్రామాలలో నుండి కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటీ ప్రెసిడెంట్ మున్నంగి పాల్ రాజ్, వైస్ ప్రెసిడెంట్ పల్లి జాన్ బాబు, సెక్రటరీ కన్నమాల ఇమ్మానుయేలు, జాయింట్ సెక్రటరీ చింతా మోజెస్, ట్రెజరర్ చిలపరపు రత్నబాబు, అడ్వైజర్స్ మట్ట రాజేంద్రప్రసాద్, తాటి ప్రభు కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మొగులూరు ఎలీషా మాట్లాడుతూ నూతన కమిటీ బాధ్యతతో పనిచేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షేమం కొరకు, నాయకులు, అధికారుల కొరకు ప్రార్థించాలని అన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్రైస్తవ సమాజ శ్రేయస్సు కొరకు సంఘాల అభివృద్ధి కొరకు కృషి చేస్తామని, క్రైస్తవ సమాజము ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తామని స్థానిక నాయకులను కలిసి ఐక్యతతో ముందుకు కొనసాగుతామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ దైవజనులు అబ్రహం, ఇస్మాయిల్, శ్యాంసుందర్, సుబ్బారావు, స్టీవెన్, ఇస్సాకు, శుభాకర రావు, సాల్మన్ రాజ్, ప్రసన్న, శామ్యూల్, స్థానిక సేవకులు ప్రసాద్ మరియు మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల సేవకులు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలనే సంకల్పంతో

## పశ్చిమ నియోజకవర్గం లో జాతీయ జెండాలు తో ర్యాలీ






**విజయవాడ పశ్చిమ ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశంలో అధికారం లో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం దేశ పౌరుల భద్రత పై ప్రత్యేక దృష్టిసారించడంతోపాటు దేశ అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలు పట్ల ప్రజల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ , శ్రీ గౌతమ్ విద్యాసంస్థల అధినేత ఎన్ సూర్యారావు తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలనే సంకల్పంతో పశ్చిమ నియోజకవర్గం లో 46 , 47 , 48 మండల బిజెపి , శ్రీ గౌతమ్ పబ్లిక్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం చిట్టినగర్ సెంటర్ నుండి కలర్ హాస్పిటల్ తిరిగి చిట్టి నగర్ సెంటర్ వరకు విద్యార్థులు బిజెపి శ్రేణులు జాతీయ జెండాలు తో ర్యాలీ నిర్వహించారు. స్వతంత్ర సమరయోధులు మరుపళ్ళ చిట్టి విగ్రహానికి బిజెపి నేతలు శ్రీ గౌతమ్ విద్యా సంస్థల అధినేత సూర్యారావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మధుకర్ జి ,అడ్డూరు శ్రీరామ్ , శ్రీనివాసరాజు , శ్రీ గౌతమ్ స్కూల్ అధినేత సూర్యరావు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో దేశంలో నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 15 పురస్కరించుకుని దేశంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు. ఈ ర్యాలీలో 46 , 47 , 48 మండల బిజెపి అధ్యక్షులు దేవిన హరి ప్రసాద్, బిజెపి నేషనల్ మహిళ నాయకురాలు బొడ్డు నాగలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా బిజెపి కోశాధికారి అవార్ బుల్లబ్బాయి,ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల గోవిందు, ఎస్సీ మోర్చా ఎర్రం శెట్టి విశ్వేస్ రావు, బిజెపి నాయకులు పోతిన బేసికంటేశ్వరుడు ఎన్టీఆర్ జిల్లా సెక్రెటరీ పైలా సురేష్, బిజెపి 49వ డివిజన్ మండల అధ్యక్షురాలు పగిడిపల్లి రాజేశ్వరి, షర్మిల కాతున్, పచ్చిపులుసు వెంకటప్రసాద్, తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## నూతన అన్న ప్రసాదం భవనం పాక్షికంగా అందుబాటులో కి వచ్చేలా తగిన చర్యలు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆగస్టు నెలాఖరుకు నూతన లడ్డు తయారీ పోటు, నూతన అన్న ప్రసాదం భవనం పాక్షికంగా భక్తులకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనానాయక్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం నిర్మాణంలో ఉన్న ప్రసాదాల తయారీ పోటు, అన్నదానం భవనాలు ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు.గత అనుభవాలు దృష్టిలో ఉంచుకునిదసరా ఉత్సవాలకు ముందే ఈ రెండు నిర్మాణాలు సిద్ధం చేసుకోవాలని, నిర్మాణ సిబ్బందిని పెంచి త్వరగా పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్ ను ఒప్పించాలని ఈవో పేర్కొన్నారు.దసరా ఉత్సవాల్లో ఈ రెండు భవనాలు కీలకం కానున్నాయని, భక్తుల సేవలో 100% ఉపయోగించేలా కార్యాచరణ చేయాలని శీనా నాయక్ ఆదేశించారు.ఈ పరిశీలన లో దేవదాయ సూపరెండెంట్ ఇంజినీర్ సుబ్రహ్మణ్యం, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోటేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజవోలు పిఏసిఎస్ చైర్మన్ గా 'కాటంరెడ్డి'



**అనుమసముద్రంపేట ఆగస్టు 11 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం రాజవోలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఏసిఎస్) చైర్మన్ గా చిరమణ గ్రామానికి చెందిన కాటంరెడ్డి నారసింహారెడ్డి ఎంపిక అయ్యారు.అలాగే చందలూరుపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చిన్నం మధుసూదనరావు రాజవోలు గ్రామానికి చెందిన నారే వెంకటసుబ్బయ్యలను సభ్యులుగా నియమితుల య్యారు.ఈ సందర్భంగా రాజవోలు సొసైటీ చైర్మన్ గా ఎంపికైన సీనియర్ టిడిపి నాయకులు కాటంరెడ్డి నరసింహ రెడ్డి మాట్లాడుతూ తమకు పదవులు వచ్చేందుకు కృషిచేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సొసైటీ అభివృద్ధికి మంత్రి ఆనం సహకారంతో తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. మండలంలోని రైతులకు అవసరమైన వాటిని అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగయ్యపేట ఆగస్టు 11 (వార్తప్రభ)** మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు, విష్ణు ప్రియ నగర్‌లో 36 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ పనులు 15వ ఫైనాన్స్ మరియు సి ఆర్ డి ఏ నిధుల సహాయంతో అమలు కానున్నాయి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, 31వ వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు , పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 31వ వార్డు కొత్తగా అభివృద్ధి చెందుతున్న వార్డు కనుక దీన్ని మోడల్ వార్డుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మున్సిపాలిటీ కృషి చేస్తోందని, ఇందులో ప్రజల కోసం ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలు, పార్కులు, ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం వంటి అన్ని సదుపాయాలను కల్పించనున్నామని,అలాగే, ప్రధాన రహదారి విస్తరణ కోసం ఆర్ అండ్ బి మంత్రితో చర్చలు జరుపుతున్నామని, ఈ రహదారిని సెంటర్ డివైడర్, లైటింగ్ ఏర్పాటు చేయబోతున్నామని, స్కూల్ జోన్ మరియు అధిక ట్రాఫిక్ ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని విస్తరింపచేయాలని నిర్ణయించుకున్నామని, అవసరమైతే ప్రత్యేక నిధులను సమీకరించి ఈ ప్రధాన రహదారి విస్తరణ పనిని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేశారు.మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించడం మాకు ప్రాధాన్యం. ఈ పనులు పూర్తయ్యాక రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుంది" అని అన్నారు.అలాగే ఆయన పేర్కొంటూ మున్సిపాలిటీ చరిత్రలో 40 ఏళ్లలో ఎన్నడూ ఇంత పెద్ద ఎత్తున పనులు లేదా నిధుల మంజూరు జరగలేదు. ఇది పట్టణం మరియు రాష్ట్రంలో ఉన్న ఉత్తమ నాయకత్వం వల్లే సాధ్యమైంది. ఇది ప్రజల ప్రభుత్వమని నిరూపణ అని అన్నారు.వార్డు కౌన్సిలర్ శ్రీ గింజుపల్లి వెంకట్రావు మాట్లాడుతూ మన వార్డు అభివృద్ధి కోసం ఈ నిధులను మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి, మున్సిపల్ చైర్మన్ కి కృతజ్ఞతలు. ఈ పనులు త్వరితగతిన పూర్తవుతాయని నమ్ముతున్నాను అని తెలిపారు.స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటితీర్థం చేపల చెరువు భూములు పరిశీలన




**చేజర్ల ఆగస్టు 11 (వార్తాప్రభ)** మండలంలోని కోటితీర్థం గ్రామం నందు గల చేపల చెరువుల సంబంధించిన విషయమై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన అర్జీ మేరకు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవిన్యూ డివిజనల్ అధికారి పావని ఆత్మకూరు వారు జాయింట్ డైరెక్టర్ ఫిషరీస్ ఎస్సీ ఇరిగేషన్ చేజర్ల తాసిల్దారు బి మురళి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఆత్మకూరు వారు సోమవారం కోటితీర్థం నందు గల భూములను పరిశీలించి తగు నివేదిక ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేయడమైనది.

## వైయస్సార్ పార్టీని వీడి టిడిపిలో చేరికలు



**జగ్గయ్యపేట ఆగస్టు 11 (వార్తప్రభ )** పట్టణంలోని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గనివాసంలో, జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన సీనియర్ వైయస్సార్ పార్టీ నాయకులు తిక్కల నాగేశ్వరరావు, తిక్కల వెంకన్న, తిక్కల సత్యం ల కుటుంబ సభ్యులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిమల్ల వెంకన్న గారి ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.బిఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, పేదలకు మేలు చేసే సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,ఇంజమూరి నాగేశ్వరరావు, పిన్నెల్లి కొండలు తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత

### కూటమి నేతలతో కలిసి అందజేసిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి ను సోమవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి అందజేశారు.47వ డివిజన్ చిట్టినగర్ కు చెందిన కుప్పం రమణ (45) మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో 47 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు నాగోతి రామారావు ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేశారు.మంజూరైన రూ 5 లక్షల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితుడికి అందజేశారు.పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఎమ్మెల్యే సుజనా చౌదరి రాజకీయాలకతీతంగా సేవలందిస్తూ ప్రజా ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని టీడీపీ నాయకులు నాగోతి రామారావు తెలిపారు.త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
కూటమి నేతలు మల్లపు రెడ్డి అప్పారావు, మైలవరపు దుర్గారావు, బాయన హేరంభ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలుడికి వీల్ చైర్ బహుకరణ

### ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు చేయూత నందిస్తూ వారి సంక్షేమానికి కృషి



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయశాఖ, మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం (అలింకో) సంయుక్త ఆధ్వర్యంలో వికలాంగులకు ఉపకరణాలను అందజేస్తున్నారు. ఊర్మిళ నగర్ కు చెందిన యవకుడు యాది వెంకట ఫణీంద్ర(25) పుట్టుకతో దివ్యాంగుడు.అతనికి వీల్ చైర్ ను అందించాలని జనసేన పార్టీ 43 వ డివిజన్ అధ్యక్షులు బొల్లేపల్లి కోటేశ్వరరావు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది ఊర్మిళా నగర్ లోని బాలుడి నివాసానికి వెళ్లి ట్రై సైకిల్ ను ఉచితంగా అందించారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో పశ్చిమ లోని దివ్యాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.నడవలేని స్థితిలో ఉన్న బాలుడికి వీల్ చైర్ అందించడంతో బాలుడి తల్లిదండ్రులు ఎమ్మెల్యే సుజనా కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మోరబోయిన రాంబాబు, వై విశ్వేశ్వరరావు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది చింతా సృజన్( బాబీ) సుజనా మిత్రా కోఆర్డినేటర్లు దుర్గా రెడ్డి, కొల్లి దుర్గారావు, సప్పా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరాలి

### బీజేపీ ఆధ్వర్యంలో కొండపల్లిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని, దేశ వ్యాప్తంగా జాతీయ జెండాలు చేతబూని హర్ ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహించాలని బీజేపీ జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు కొండపల్లి బ్యాంకు సెంటర్ నుంచి బీ కాలనీ సెంటర్ వరకు క్రాంతి హై స్కూల్ విద్యార్థులతో కలిసి సోమవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. జై బోలో భారత్ మాతాకి జై, మాతరం.. మాతరం.. వందేమాతరం అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్యాన్ని పూర్తి చేసుకున్న భారత దేశంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రజలందరూ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవాలన్నారు. భారత దేశం ప్రపంచంలో ముందుండాలనే సంకల్పంతో రాబోయే వందో సంవత్సరం నాటికి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జిల్లా కార్యదర్శి మారాసు కృష్ణమోహన్, పార్టీ నాయకులు కిలారు దిలీప్, నూతులపాటి బాలకోటేశ్వరరావు, రేగళ్ల రఘునాథ రెడ్డి, కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, ప్రధాన కార్యదర్శులు యుగంధర్, భవాని, కృష్ణకుమారి, కొండపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, యర్రంశెట్టి నాని, క్రాంతి హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆమనగల్ లో నేడు ఎమ్మెల్యే అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

**ముఖ్యఅతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి .**



**ఎల్బీనగర్ :వార్తప్రభ (ఆగస్టు 11)::**ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకం కింద రూ.32 కోట్లతో పలు వార్డులలో ఒహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, పైప్‌లైన్ నిర్మాణాలకు రేపు 12న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 10:30కి ముర్తూజపల్లి, 11:00కి నుగలబండ, 11:20కి గుర్రంగుట్ట,11:40కి జంఘూరెడ్డిపల్లి, 12:00కి ఎంపీడీవో కార్యాలయం వద్ద కార్యక్రమాలు జరగనున్నాయి. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మీడియా మిత్రులు హాజరుకావాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శేఖర్ కోరారు.

# పేకాటలో గొడవపడి ప్రాణాలే కోల్పోయాడు





**జి.కొండూరు ఆగష్టు 11 (వార్తప్రభ)** పేకాటలో ఆర్థిక లావాదేవీల విషయమై గొడవపడి చివరికి ప్రాణాలే కోల్పోయాడు ఒక వ్యక్తి.ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం,వెలగలేరు గ్రామ శివారులో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం వెలగలేరు గ్రామానికి చెందిన కొందరు గ్రామ శివారులోని ఓ ఆలయం ఎదురుగా ఉన్న రేకుల షెడ్డులో ఆదివారం సాయంత్రం పేకాట ఆడుతుండగా ఇద్దరిమధ్య ఆర్థిక లావాదేవీలపై వివాదం తలెత్తింది.దీంతో పగిడాల నాగయ్య(55)పై గార్లపాటి చిన్న వెంకటేశ్వర రావు కర్రతో దాడి చేసి తలపై కొట్టగా తలకు రక్త గాయం కావడంతో నాగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.భయపడిన పేకాటరాయుళ్లు అక్కడి నుంచి పరారయ్యారు.నాగయ్య హత్య విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న జి.కొండూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.మృతుడు నాగయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.మృతుడు నాగయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా రు.

## జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ -2025 పోటీలకు ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి




**కాకినాడ ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆదిత్య డిగ్రీ కళాశాలలో బి.ఎస్.సి. డేటా సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వి శ్రీరామ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ – 2025 పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించి,జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్– 2025 పోటీలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు.వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్, తెలంగాణా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ గండిపేట్ లో జరిగిన తెలంగాణా డిస్ట్రిక్ట్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్– 2025పోటీలు ఆదివారం జరిగాయి. ఈ పోటీలలో 75 కిలోల కేటగిరీలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో డేటా సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వి.శ్రీరామ్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించడమే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. 105 కిలోలు బెంచ్ ప్రెస్, 200 కిలోలు డెడ్ లిఫ్ట్ చేసి చక్కని ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచిన వి.శ్రీ రామ్ నిర్వాహకుల చేతులమీదుగా బంగారు పతకం అందుకున్నాడు. ఈసందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు విద్యార్థిని అభినందించి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యా సాంస్కృతిక అంశాలతో పాటు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, క్రీడలు మానసిక ఆనందానికి, శారీరక దృఢత్వానికి దోహద పడతాయాని అన్నారు. జాతీయ స్థాయిలో చక్కని ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించాలని అన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జి మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి టి.తేజేశ్వరరావు, తల్లిదండ్రులు బంగారు పతకం సాధించిన శ్రీరామ్ ను అభినందించారు.

# అభాగ్యులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



**కంకిపాడు ఆగస్టు 11 (వార్తా ప్రభ, ప్రతినిధి)**అభాగ్యులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడు తెలుగుదేశం గ్రామ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ని తొలిసారిగా గ్రామ పార్టీ కార్యాలయానికి రావడంతో టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వివిధ గ్రామాలకు చెందిన 22 మందికి కుమార్ 16 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన దాఖలాలే లేవన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కాకుండానే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో పెనమలూరు నియోజకవర్గంలో సుమారు 6 కోట్ల రూపాయల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులని అందజేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కళ్యాణి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కొండ నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ పులి శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జులు కాకుమాను రమేష్, వీరంకి శ్యాము, బూత్ కన్వీనర్లు బాజీ, రామారావు, వివిధ గ్రామాల కూటమి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 46 సంవత్సరాల కాలనీవాసుల కళ నెరవేర్చిన..... ఎమ్మెల్యే బోడె



**కంకిపాడు ఆగస్టు 11 (వార్తా ప్రభ, ప్రతినిధి)**గత 46 సంవత్సరాలుగా ఎంతోమంది ఎమ్మెల్యేలు,ప్రభుత్వాలు మారిన రెల్ కాలనీవాసులు ఉంటున్న భూములకి పట్టాల కోసం ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేరు. వారి కళ కలగానే నిలిచిపోకుండా ఎన్నికల ప్రచారంలో బోడె ప్రసాద్ గెలిచిన తర్వాత పట్టాలు ఇస్తాను అని ఇచ్చిన మాట ప్రకారం, ఇచ్చిన మాటను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ నిలబెట్టుకున్నారు. మండల కేంద్రమైన కంకిపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సోమవారం పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ రెల్ కాలనీలో నివాసం ఉంటున్న 20 కుటుంబాలు వారికి రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొని కాలనీవాసులందరికీ పట్టాలు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం శాశ్వతంగా కావాలి అనుకోను, పేద ప్రజల గుండెల్లో అభిమానం శాశ్వతంగా కావాలని కోరుకుంటాను అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని అది కాలక్రమేనా పరిస్థితులను బట్టి చేస్తామన్నారు. కంకిపాడు గ్రామానికి ప్రధానమైన సమస్య బందర్ రోడ్డు కి ఇరువైపులా డ్రైనేజీ అది త్వరలోనే ఎనర్జిస్ నిధులు ద్వారా పూర్తి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి కొద్ది కాలంలోని నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు. నా గురించి గ్రామ సింహాలు ఎంత మొరిగిన పట్టించుకోకుండా నా పని నేను చేసుకుంటూ వెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాకీ రమణ, ఆర్డీవో హీలా సారున్, ఎంపీడీవో అనూష, తాహసిల్దార్ భవనారాయణ, వైస్ ఎంపీపీ కిషోర్, వార్డు సభ్యులు చిట్టూరి కోటయ్య, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొండా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్బంగా తన వీరాభిమాని "బొబ్బ శ్రీనివాస్" ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 11, వార్తాప్రభ) :** పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న నిజాంపేట్ కార్పొరేషన్ కు చెందిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వీరాభిమాని "బొబ్బ శ్రీనివాస్" గత రెండు రోజుల క్రితం ముందస్తుగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలవగా, బొబ్బ శ్రీనివాస్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి.... బొబ్బ శ్రీనివాస్ జీవితంలో ఆరోగ్యం, ఆనందం, విజయాల తో నిండిపోవాలని, తన జీవితం ప్రతి రోజు సంతోషభరితంగా సాగాలని, ప్రజా సేవలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు.

# రక్తహీనత నివారణకు డీ వార్మింగ్ డే!!

- డి వార్మింగ్ డే పైన ప్రచారం ఎంతో అవసరం
- వ్యక్తిగత, పరిసరాల శుభ్రత నివారణ మార్గాలు
- నులి పురుగుల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం
- జువాలజీ హెచ్ఓడి డాక్టర్ కిరణ్మయి




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 11 (వార్తాప్రభ ప్రతినిధి)** రక్తహీనత నివారణకు డీ వార్మింగ్ డే నిర్వహిస్తున్నట్లు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ హెచ్ఓడి డాక్టర్ కిరణ్మయి తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ కళాశాలలో డీ వార్మింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ.....నులిపురుగుల వలన రక్తహీనత, పోషకాలు లోపం, ఆకలి మందగించటం, నీరసం, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆమె చెప్పారు. ఆల్బెండజోల్ మాత్ర వేయడం ద్వారా రక్త హీనత నివారణ, పోషకాలు గ్రహించడం జరుగుతుందని తద్వారా ఏకాగ్రత పెరుగుతుందని ఆమె తెలిపారు. నులిపురుగులను నివారించడానికి పరిశుభ్రతను పాటించడం, ఆహార పదార్థాల శుద్ధి నివారణ మందులు అవసరం అని సూచించారు. నులి పురుగుల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. నులిపురుగుల నివారణ మనందరి బాధ్యత. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం, మనందరం కలిసికట్టుగా పనిచేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, పలు విభాగాల హెచ్వోడీలు, లెక్చరర్లు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# చేజర్ల పిఎసిఎస్ చైర్మన్ గా భూదళ్ళ వీర రాఘవరెడ్డి నియామకం



**చేజర్ల ఆగస్టు 11 (వార్తాప్రభ)** చేజర్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా భూదళ్ళ వీర రాఘవరెడ్డి ఎంపికయ్యారు.సభ్యులుగా వావిలేరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మదమంచి సుధీర్ కుమార్ నడిగడ్డ అగ్రహారం గ్రామానికి చెందిన ఆరెద్దుల రామకృష్ణయ్య నియమితులయ్యారు.ఈ సందర్భంగా భూదళ్ళ విరారఘవ రెడ్డి మాట్లాడుతూ తమకు పదవులు వచ్చేందుకు కృషి చేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణ రెడ్డికి టిడిపి సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ తాళ్లూరి గిరినాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.చేజర్ల సొసైటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని రైతులకు సొసైటీ నుండి అందవలసినవి ఏవైనా వారికి అందేలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

# మంచి మనసు చాటుకున్న కొడాలి వినోద్.


**పేద విద్యార్థికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన కొడాలి వినోద్**

**బొర్రా బాలసాయి చారిటబుల్ ట్రస్ట్ తరఫున సహాయం.**



**ముదినేపల్లి ఆగస్టు 11 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం, ముదినేపల్లి కి చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త గంటాడ కోటేశ్వరరావు కుమారుడు గంటాడ రవికిరణ్ కి ఇంటర్ లో 10000 కి 988 మార్కులు మరియు ఎంసెట్ లో ర్యాంక్ 10000 తెచ్చుకుని బీటెక్ లో ఉచిత సీట్ తెచ్చుకుని హాస్టల్ ఫీజు కట్టే స్థోమత లేక నియోజకవర్గ కో కన్వీనర్ మరియు రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్ కొడాలి వినోద్ ని ఆశ్రయించగా, కొడాలి వినోద్ వారి హాస్టల్ ఫీజు నిమిత్తం బొర్రా బాలసాయి చారిటబుల్ ట్రస్ట్ తరుపున 10000/– రూపాయలు ఆర్థికసాయం అందజేసి బీటెక్ పూర్తి చేసేదాకా ప్రతి సంవత్సరం హాస్టల్ ఫీజు కి ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్



**కైకలూరు ఆగస్టు 11 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, కైకలూరు మాజీ దూలం నాగేశ్వరరావు,ఈరోజు మధ్యాహ్నం పిచ్చుకల శ్యామల రావు ఆహ్వానం మేరకు కైకలూరు దానగూడెం రోడ్డు లో జరిగిన నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు.వీరితోపాటు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి ఎండి గాలిబ్ బాబు, కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాంబాబు(రాము), కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షులు సమయం రామాంజనేయులు(అంజి),జిల్లా బూత్ కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పంజా నాగు,ఉండ్రమాట్ల యేసు కుమార్,సుంకర శివ,బోను ప్రకాష్,జాహ్నవి సురేష్, పిచ్చుకల సూరిబాబు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.



**ఎల్బీనగర్: వార్తప్రభ( ఆగష్టు 11):** ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ...పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని,నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ భారస అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,ఇతర నేతలు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం హుండీల ఆదాయం పది లక్షల 32 వేల 522 రూపాయలు.



**హనుమాన్ జంక్షన్, ఆగస్ట్ 11(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ లో ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం హుండిలను సోమవారం లెక్కించగా 10,32,522 /– లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవాలయ ఇ. ఓ, పితాని తారకేస్వరారావు తెలిపారు. ఇది 76 రోజుల ఆదాయం అని చెప్పారు. ఈ హుండిల లెక్కింపు పర్యవేక్షణాధికారి గా మొందూరు గ్రూప్ దేవస్థానంల ఇ ఓ ఎం రాంబాబు వ్యవహరించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు వేమూరి శ్రీనివాసరావు, పావులూరి రామారావు, గరికపాటి చంటి, వడ్డి వాసవి దేవి ఆలయ సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు ఆయకట్టు భూములు, వాగు పోరంబోకు ఆక్రమణలు తొలగించండి

**బిజెపి జిల్లా నాయకులు ఎన్ సూరిబాబు**



**విస్సన్నపేట ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో కలగర గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రమ్మ చెరువు ఆయకట్టు వాగు పోరంబోకు భూముల ఆక్రమణలను తొలగించాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదు చేసినట్లు మీడియా సమావేశం లో తెలియజేశారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**మైలవరం సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం**

**త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ గా కరెడ్ల**



**మైలవరం:ఆగస్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు.మైలవరంలో పట్టణంలో ది మైలవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు పిఏసీఎస్ నూతన చైర్మన్ గా నియామకమైన కరెడ్ల వెంకట నారాయణ,కమిటీ సభ్యులుగా నియామకమైన ఒరుగు వెంకటేశ్వర రావు, భూక్యా కుమారి లను అభినందించి వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.ముందు గా మైలవరం ప్రధాన సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాదయాత్రతో భారీ ర్యాలీగా సొసైటీ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ పార్టీకి ఎప్పటినుంచో విధేయులుగా ఉంటూ సేవలందిస్తున్న, అపార అనుభవం కలిగిన కరెడ్ల వెంకట నారాయణ ని సొసైటీ త్రిసభ్య చైర్ పర్సన్ గా నియమించడం సంతోషకరమ్మన్నారు. ప్రభుత్వం సూపర్–6 పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు తొలి విడత రూ. 7వేలు బ్యాంకు ఖాతాలకు ఇప్పటికే జమ చేసినట్లు తెలిపారు. కర్షకులకు పెట్టుబడి సహాయం అందించిడం జరిగిందన్నారు.ఈనెల 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నామ ని పేర్కొన్నారు.పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.6 వేలు పెంచినట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు తెచ్చి విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి జరుగు తుందని వెల్లడించారు.

**మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత:** మైలవరం పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు పజ్జూరు శివన్నారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఆయనకు టీడీపీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా కింద రూ.5లక్షలు మంజూరు అయ్యాయి.దీనికి సంబంధించిన సొమ్ము ను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు బాధిత కుటుంబానికి చెక్కు రూపంలో సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవే పరమావధిగా పనిచేస్తా : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- వివిధ సమస్యలపై ఎమ్మెల్యే రాముకు అర్జీలు అందించిన ప్రజానీకం..
- సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు..





**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తూ, గుడివాడ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే రాము ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. గుడివాడ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యేకు అందజేశారు. సంబంధిత శాఖల అధికారులకు ఫోన్లు చేసిన ఎమ్మెల్యే రాము.. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించారు. ఆర్థిక పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని.. కలిసిన వారికి ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. సమస్యలపై స్పందిస్తూ భరోసా ఇస్తున్న ఎమ్మెల్యే రాముకు ప్రజానీకం ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ అభివృద్ధితో పాటుగా, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తున్నానన్నారు. గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, పెద్దు వీరభద్రరావు ఈ కార్యక్రమంలో పాల్గొనగా.. జనసేన నాయకులు పాలంకి సారథి, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్ మరియు సభ్యులు, ఫిషర్మెంట్ సొసైటీ నాయకులు, పలు అసోసియేషన్ల పెద్దలు, కార్మిక సంఘాల నాయకులు, గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రజానీకం, తదితరులు ఎమ్మెల్యే రామును కలిసిన వారిలో ఉన్నారు.

## స్టేడియం జిమ్ కోచ్ మారేళ్ళకు ఘనసత్కారం



**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఇటీవల కేరళ కోజికోడ్ లో జరిగిన నేషనల్ మాస్టర్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఎన్టీఆర్ స్టేడియం కోచ్ మారేళ్ళ వెంకటేశ్వరరావు బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ స్టేడియం జిమ్ శిక్షకులు, స్టేడియం కమిటీ నాయకులతో కలిసి స్థానిక ఎన్టీఆర్ స్టేడియం జిమ్ లో మారేళ్ళకు ఘన సత్కారం చేశారు. వివిధ విభాగాలలో మొత్తం 410 కేజీలతో బంగారు పతకాన్ని సాధించిన మారెళ్ళ సత్కార అనంతరం మాట్లాడుతూ వ్యాయామశాలల్లో శ్రమించటం ద్వారా దేహదారుడ్యం పొందాలి కానీ అనారోగ్య కర మందులను అందుకోసం వాడరాదు అన్నారు. నేటి కాలమాన పరిస్థితులను బట్టి యువత శరీర సౌష్టవాన్ని కలిగి ఉండాలన్నారు. ఎన్టీఆర్ స్టేడియం జీవితకాల సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు మాట్లాడుతూ కోచ్ మారెళ్ళ శిక్షణ తో ఎందరో యువకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉద్యోగాలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ నాయకులు వల్లభనేని లక్ష్మీ కృష్ణ వరప్రసాద్, గూడెపు బాబు, జిమ్ కోచ్లు పోలిపల్లి ఉష, ఎన్ నరేంద్ర, జిమ్ శిక్షకులు ఉబ్బాల శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, సాగిరాజు ఉదయ భాస్కరరాజు, నక్కా అను, పెద్ది జాన్ బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగడాల పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** బిజెపి జిల్లా కార్యదర్శి అంగడాల సతీష్ పుట్టినరోజు వేడుకలను బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, బిజెపి కృష్ణాజిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ లు పలువురు ప్రముఖులు పాల్గొని సతీష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులతో కలిసి అభిమానులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్ సతీష్ కట్ చేశారు. ఈ సందర్భంగా సతీష్ ను కూటమి పార్టీల నాయకులు శాలువాలతో సత్కరిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా హిత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే సతీష్ భగవంతుని ఆశీస్సులతో ప్రజా జీవితంలో మరింత ముందుకు వెళ్లాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కృష్ణా జిల్లా ఇంచార్జ్ కపర్తి, మాజీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీ రాజబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆర్ కె, జిల్లా నాయకులు సూరే గాంధీ, యర్రపోతు అర్జున్, టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే 'మీ కోసం'



**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** మీకోసంలో వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామనీ మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమములో 5 ఐదు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఇందులో టిడ్కోకు సంబంధించి నాలుగు మరియు ఆక్రమణలకు సంబంధించి 1 (ఒకటి) అర్జీలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ కమీషనర్ పి. శ్రీనివాసరావు, మునిపిపల్ ఇంజనీర్ ఎ.ఎస్.ఎన్. ప్రసాద్, అకౌంట్స్ ఆఫీసర్ జి.టి.నాయుడు, మునిసిపల్ మేనేజర్ బి. నిర్మలాకుమారి, అస్సిస్టెంట్ సిటి ప్లానర్ వి. యేసు బాబు, సి.ఎమ్.ఎమ్ మరియు వివిధ సెక్షన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా సంగీత కచేరి



**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** శ్రీ విశ్వావసు నామ సంవత్సర శ్రావణ బహుళ అష్టమి శనివారం అనగా ది. 16-08-2025 సాయంత్రం శ్రీత్యాగబ్రహ్మ వైభవ ప్రకాశసభ మరియు ఉపద్రష్ట ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణా జిల్లా, గుడివాడ పట్టణంలో ఉపద్రష్ట వారి సత్రంలో పదహారవ తేది సాయంత్రం 6 గంటలకు ప్రముఖ వేణుగాన విద్వాంసులు గురజ ద్రోణేంద్ర ఫణి కుమార్ చే (గూడూరు) వేణుగాన కచేరి కలదు. పెరవలి నందకుమార్ (గుంటూరు) - వయోలిన్ పై మంగళగిరి శ్రీధర్ (నూజివీడు) - మృదంగం పై వాద్య సహకారాన్ని అందిస్తున్నారు. కనుక అందరూ ఈ సంగీత కార్యక్రమానికి విచ్చేసి, జయప్రదం చేయవలసినదిగా నిర్వాహకులు కోరుతున్నారు.

## సత్వర సమస్యల పరిష్కారం మీకోసం

**-కృష్ణాజిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఫర్వీన్ జహీద్**



**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ప్రజల సమస్యలను సత్వర పరిష్కారానికి మీకోసం ఎంతో ఉపయోగపడుతుందని కృష్ణాజిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఫర్వీన్ జహీద్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో మీకోసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణాజిల్లా అసిస్టెంట్ కలెక్టర్ జహీద్ పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంద్భరంగా అమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం మీ కోసం ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని త్వరతగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ బాల బాను విద్యాలయంలో ఎక్కిరాల కృష్ణమాచార్యులు జయంతి వేడుకలు



**కోడూరు,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** కోడూరు లోని శ్రీ బాలభాను విద్యాలయంలో ఎక్కిరాల కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ బాలబాను విద్యాలయంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఉమ్మడి కృష్ణా జిల్లాలో 200 మార్కులకు గాను 150 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన ఊటగుండం గ్రామానికి చెందిన భట్రాజు కావ్య, మరియు జరుగువానిపాలెం గ్రామానికి చెందిన అప్పికట్ల మురళీకృష్ణ, వరికూటి శేషుబాబు, ఉల్లిపాలెం గ్రామానికి చెందిన బడే నాగ ప్రతాప్ లను దుశ్యాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ బాలభాను విద్యాలయం చైర్మన్ అద్దేపల్లి బాలచంద్ మాట్లాడుతూ మా గురువులు ఎక్కిరాల కృష్ణమాచార్యులు జయంతి సందర్భంగా స్కూల్లో పలు కార్యక్రమాలు పూజలు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య అన్నదాన సత్రం ప్రారంభం...



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి ఆలయం సమీపంలో ఆర్య వైశ్య అన్నదాన సత్రం ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్య వైశ్య ప్రముఖులు స్వామి గోపాల్ రావు దంపతులను ఆర్యవైశ్య పెద్దలు ఘనంగా సన్మా నించారు...

# కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు,మరియు బార్ షాపులు కేటాయించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం..

- రాష్ట్రంలో 1.6 లక్షల, కల్లుగీత కార్మిక సహకార పరపతి సంఘాలకు,3.534,కల్లుగీత కార్మికులకులను ఆదుకున్న ప్రభుత్వం..
- కల్లుగీత కార్మికులకు 50 సంవత్సరాలకే పింఛను అందిస్తున్న కూటమి ప్రభుత్వం..



**నూజివీడు,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** కల్లుగీత కార్మికులకు మద్యం షాపులలో కూటమి ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కేటాయించినందుకు గాను నూజివీడు నియోజకవర్గ కల్లు గీత కార్మికులు, రాష్ట్ర గౌడ సంఘం కార్పొరేషన్ చైర్మన్ వి.గురుమూర్తి ఆధ్వర్యంలో నూజివీడు తెలుగుదేశం పార్టీ ఆఫీసు నుండి ఆర్, టి,సి,బస్టాండ్ సెంటర్ వరకూ భారీ ర్యాలీ చేసిన అనంతరం సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూల దండలు వేసిన తదనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గురుమూర్తి మాట్లాడుతూ... రాష్ట్రంలో కల్లు గీత కార్మికులను ఆదుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించడం ద్వారా తమ జాతి ఆర్థికంగా ఎంతో ఎదగవచ్చన్నారు. ఏలూరు జిల్లాలో దీని ద్వారా 14 షాపులు, నియోజకవర్గ పరిధిలో 4 మద్యం దుకాణాలు లభించాయని తద్వారా మా గీత కార్మిక కుటుంబాలు ఎంతో సంతోషంగా ఉన్నాయన్నారు. త్వరలో బార్లకు కూడా కేటాయింపు జరుగుతుందన్నారు. నియోజకవర్గములో ఇప్పటికీ కొత్తగా 89 కల్లుగీత కార్మికుల గుర్తింపు కార్డులు మంజూరయ్యాయన్నారు. 50 శాతం సబ్సిటీతో కల్లుగీత కార్మికుల కు రూ,30 లక్షల వరకూ రుణాలు ప్రభుత్వం అందిస్తుందని దాన్ని కల్లు గీత కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గీత కార్మికుడు చెట్టు నుండి పడి మరణిస్తే రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. గీత కార్మికులు ప్రమాదంలో అంగవైకల్యం ఏర్పడితే వయసుతో నిమిత్తం లేకుండా పింఛను అందిస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారు. శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకూ ఉన్న సముద్ర తీరాన తాడి చెట్లను పెంచి గీత కార్మికులకు చేయూతనిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. తాడి చెట్లకు పన్ను చెల్లింపు రద్దు చేసి గీత కార్మికులను ఆదుకున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని తెలియజేసారు. గతంలో గీత కార్మికులకు రూ.70 కోట్లు కేటాయించింది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రంలో 1.6 లక్షల కల్లుగీత సహకార సమాఖ్య సంఘాలకు సుమారు రూ.3.44.కోట్ల మేర లబ్ది చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో ఆనాడు 20 శాతం చట్ట సభల్లో రిజర్వేషన్ అన్న ఎన్, టి, ఆర్. గారు కల్పిస్తే ఈనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 35 శాతం రాజకీయంగా రిజర్వేషన్ కల్పించి ఎంతోమందిని ఆనాడు దేవేంద్ర గౌడ్,కె, కృష్ణమూర్తి, పితాని, ఏ, సత్య ప్రసాద్, సుబాస్, ఇలా ఎంతో మందిని చట్ట సభల్లోకి పంపి గీత కార్మికుల గౌరవం పెంచింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ గారు అన్నారు. విదేశీ విద్య ద్వారా గీత కార్మిక కుటుంబాలు ఉన్నత విద్యనభ్యసించి ఎంతో ఆర్థిక ప్రగతి సాదించారన్నారు.గీత కార్మికులకు సైకిళ్ళు,మోటారు సైకిల్, గీత పరికరాలు అందించిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని గుర్తు చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ నిర్ణయం ద్వారా 345 మంది గీత కార్మిక కుటుంబాలకు మద్యం దుకాణాలు లభించాయన్నారు. అనంతరం 8 మంది గీత కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ పరిశీలికులు శ్రీనివాసరావు , నూజివీడు గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## చేనేతలకు,మగ్గాలకు ఉచిత విద్యుత్ పట్ల హర్షం


**-సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం**




**కాకినాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం చేనేతలకు కూటమి ప్రభుత్వం చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని, చేనేత వస్త్రాలపై 5% జిఎస్టి ని రాష్ట్ర ప్రభుత్వం భరించడం జరుగుతుందని, నేతన్న భరోస పథకాన్ని అమలు చేస్తుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందుకు గాను సోమవారం ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పప్పు దుర్గా రమేష్, కాకినాడ పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు వింజమూరి వెంకట సుబ్బారావు (చినబాబు) ఆధ్వర్యంలో కాకినాడ సిటీ నియోజకవర్గం పరిధిలో చేనేతలతో కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు ముఖ్యఅతిథిగా థాంక్యూ సీఎం సార్..!అనే కార్యక్రమాన్ని కృత్ఞతలు చెబుతూ ముందుగా చేనేత మగ్గానికి పూజ చేసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం 100 అడుగుల చేనేత చీరపై థాంక్యూ సీఎం సార్ అనే నినాదంతో మెయిన్ రోడ్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం చేనేత వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ నిర్వహిస్తున్నామని చెప్పారు. చేనేత జాతీయోద్యమ నాయకుడు దివంగత ప్రగడ కోటయ్య జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆయన భారీ విగ్రహాన్ని మంగళగిరి నేతన్న సెంటరు వద్ద నిర్మాణానికి ప్రతిపాదించినట్లు కొండబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి సత్యనారాయణ, కాకినాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బడిగంటి దేవి, కాకినాడ జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు జగ్గారపు మల్లికార్జున, పసగడుగుల శేషగిరిరావు,దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షురాలు నక్కిన విజయలక్ష్మి,కర్ణభక్త సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి గుడిమెట్ల వీర్రాజు,కరికాల భక్త సంఘం యువజన విభాగం నాయకుడు పోతాబత్తుల పవన్ కుమార్,పీఏసిఎస్ చైర్మన్, ఏఎంసి డైరెక్టర్ కొల్లు వెంకటేశ్వరరావు, సూపర్ బజార్ సీఈఓ వల్లభదాస శివాజీ గణేష్, మాజీ ఎంపిటిసి చిల్లపల్లి గణపతి, పలివెల లక్ష్మి, మంచింశెట్టి నటరాజ్, శీరం లక్ష్మణప్రసాద్, పందిరి చంద్రశేఖర్, పొన్నగంటి రామారావు, తిప్పాని స్వరూప్, తుమ్మ కుమారి,ఇ%శీ%దన శ్రీనివాస్,పంపన వెంకటేశ్వరరావు, పాడిశెట్టి సుబ్రహ్మణ్యం, కడారి భవాని,పప్పు వీర కుమార్,పచారి నాగేశ్వరరావు,చిలుకోటి రామ్మోహనరావు, పంపన ఎర్రంప్రసాద్, శాగా సత్యలింగం, కొల్లి శివ నాగేశ్వరరావు, పందిరి చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

## ప్రజా అభివృద్ధి సంక్షేమాలను స్వచ్ఛందంగా నిర్వహించాలి

**-పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్**





**దుర్గాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు మాదిరిగా మిగతా ఔత్సాహికులు కూడా ప్రజాభివృద్ధి, సంక్షేమ సేవా కార్యక్రమాలను సొంత సొమ్ములతో స్వచ్ఛందంగా చేపట్టాలని పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ పిలుపును ఇచ్చారు. సాయిప్రియ సేవా సమితిని స్థాపించి జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొన్నేళ్ళుగా నిరవధికంగా జ్యోతుల శ్రీనివాసు చేపడుతూ ఉన్నారు. ప్రజా సేవ చేయాలనుకునే ప్రతీ ఔత్సాహిక నాయకుడూ కూడా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను జ్యోతుల శ్రీనివాసు మాదిరిగానే స్వచ్ఛందంగా నిర్వహించాలని మర్రెడ్డి శ్రీనివాస్ సూచించారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడలో సాయిప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో కాకినాడ శ్రీ కిరణ్ కంటి హాస్పిటల్ యాజమాన్యం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించింది. ఈ శిబిరాన్ని ప్రారంభించిన మర్రెడ్డి తాను కూడా కంటి వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మర్రెడ్డి శ్రీనివాస్ సభికులకు ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్.డి.ఏ. ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పిఠాపురం నియోజకవర్గాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని, ఔత్సాహికులు అందరూ పవన్ కళ్యాణ్ ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సేవలో నిమగ్నం అవ్వాలని మర్రెడ్డి శ్రీనివాస్ కోరారు. సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ... సాయిప్రియ సేవాసమితి గత 15 సంవత్సరాల నుండి దుర్గాడ గ్రామానికి అనేక సేవలను అందించిందని, ఈ సేవలు కొనసాగింపులో భాగంగానే ఈ రోజు ఈ ఉచిత కంటి శిబిరాన్ని కూడా నిర్వహిస్తున్నాం అన్నారు. అవసరమైన ప్రతి ఒక్కరూ కూడా సాయిప్రియ సేవా సమితి సేవా కార్యక్రమాల ద్వారా లబ్ధిపొంది సద్వినియోగం చేసుకోవాలని సభముఖంగా జ్యోతుల శ్రీనివాసు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వివర్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బేతా సత్తిబాబు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శాఖ నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ కందా శ్రీను, వార్డు సభ్యులు గుండ్ర సీతారాం, సఖినాల రాంబాబు, గాది చంద్రరావు, ఇంటి తమ్మాజీ, దేశిలంక నానాజీ, రావుల తాతారావు, మేడిబోయిన సత్యనారాయణ, జ్యోతుల వాసు, కాపారపు వెంకటరమణ, కొమ్మూరి కృష్ణ, గొల్లపల్లి గంగా ఈశ్వరుడు, వెలుగుల లక్ష్మణ్, ఉమ్మడి బోడకొండ, చేశెట్టి భద్రం, శాఖ సురేష, కోలా శివ, కాపారపు వెంకట రమణ, రావుల రమణ, జ్యోతుల గొపి, మేడిబోయిన శ్రీను, స్టీఫెన్, ఉబా రమేష్, ఇప్పర్తి శ్రీను, పెదపాటి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎ.సి.ఎస్. నాన్ ఆఫిషియల్ కమిటీ ప్రమాణ స్వికార ఉత్సవం



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే నియమించబడిన పెనుగంచిప్రోలు పిఎసిఎస్ నూతన నాన్ అఫీషియల్ కమిటీ సోమవారం ప్రమాణస్వీకారం జరిగినది. చైర్ పర్సన్ గా కర్ల వెంకట నారాయణ పర్సన్ గా నెమలికొండ వేణుకుమారి మరియు పర్సన్ గా కనపర్తి శ్రీనివాస్ రావు ఈరోజు మూడు గంటల ఆరు నిమిషాలకు సంఘ కార్యాలయంలో ప్రమాణస్వీకారం ఉత్సవం జరిగినది,ఈ కార్యక్రమనకు కేడీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ పారుపల్లి దుర్గాప్రసాద్ మరియు సంఘ సీఈవో ఎస్ కొండల శర్మ వారిద్దరూ వారిచే ప్రమాణ స్వీకారం చేయించినారు .ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు. నూతలపాటి కృష్ణ, గజ్జి కృష్ణమూర్తి , బొలం లింగయ్య , నూతలపాటి వెంకటేష్ చూంచు రమేష్ బాబు, జిల్లేపల్లి సుధీర్ బాబు,షేక్, మహమ్మద్ ఆజాద్, మురుకుట్ల వెంకటేశ్వరరావు , ఏనుగుల వెంకటరెడ్డి, దుడ్ల వినయ్ , డాక్టర్,కర్లకోటేశ్వరావు , కల్లూరి శ్రీవాణి, తునికి పాటి శివ, కాకాని బ్రహ్మం, కొత్తపల్లి సతీష్ కుమార్, చింతల, పాండవులు, ముళ్లగిరి, రాంబాబు, కార్యాలయసిబ్బంది , తదితరులు పాల్గొన్నారు..

# రాజకీయాలకు అతీతంగా సొసైటీ సభ్యులకు రుణాలు అందించండి-ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

● కవులూరు సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం ● పిఏసీఎస్ చైర్ పర్సన్ గా చెరుకూరి




**జి.కొండూరు,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** రాజకీయాలకు అతీతంగా సొసైటీ సభ్యులకు నూతన త్రిసభ్య కమిటీ చైర్మన్, సభ్యులు రుణాలు, పథకాలు అందజేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు సూచించారు. మండలంలోని కవులూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసీఎస్) త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం కవులూరు సొసైటీ ప్రాంగణంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు పిఏసీఎస్ నూతన చైర్మన్ గా నియామకమైన చెరుకూరి గంగాధరరావు, సభ్యులుగా నూతక్కి భారతి, బసవబోయిన సాంబశివరావు లను త్రిసభ్య కమిటీని అభినందించి వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యాల మేరకు రైతులకు విశేష సేవలందించాలని వారికి సూచించారు. వారికి రాయితీపై ప్రభుత్వం నుంచి మంజూరు అయ్యే ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. 'అన్నదాత సుఖీభవ' అమలుతో రైతులకు కొంత ఊరట లభించిందని అన్నారు. అన్నదాతలకు ఎటువంటి సమస్యలున్నా తక్షణమే స్పందించాలని వారికి సూచించారు. సభ్యులకు సేవలందించడంలో మంచి పేరు తెచ్చుకుని రైతుల అభిమానాన్ని చూరగొనాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంక్ దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉంది

**-రాష్ట్ర భూగర్భ మరియు గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.**




**చల్లపల్లి/అవనిగడ్డ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** కేడీసీసీ బ్యాంక్ దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉందని రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం చల్లపల్లి బైపాస్ రోడ్డులో అశోక్ నగర్ వద్ద రూ.కోటి 58 లక్షలతో నూతనంగా నిర్మించిన కేడీసీసీ బ్యాంక్ చల్లపల్లి శాఖ స్వంత భవనం ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ విచ్చేసి నూతన భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ హయాంలో రైతులు లేని సంఘాలు, రైతులు కాని వారితో త్రిసభ్య కమిటీలు ఏర్పాటు చేసి సహకార వ్యవస్థను నాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అసలైన రైతులతో త్రిసభ్య కమిటీలు ఏర్పాటు చేసి సహకార వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తోందన్నారు. ఎరువులు అవసరానికి మించి వినియోగించవద్దని సూచించారు. కేంద్రం నుంచి సరఫరా తక్కువగా ఉన్నా రైతుల అవసరాలకు సరిపడా సమకూర్చుతున్నామని తెలిపారు. వరి, మామిడి, మిర్చి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంటే, వైసీపీ డ్రామా రాజకీయం చేస్తోందన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాట సమయంలోనే సహకార ఉద్యమం ఉవ్వెత్తున సాగిందన్నారు. దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ, సహకార వ్యవస్థ ఏర్పాటుతోనే గ్రామాల అభివృద్ధి, తద్వారా దేశాభివృద్ధి సాధించాలని మహాత్మా గాంధీ నిర్దేశించిన స్వాతంత్ర ఉద్యమ లక్ష్యం అన్నారు. మహాత్ముని లక్ష్యసాధనకు అనుగుణంగా ఎంతోమంది కృషి చేసి సహకార వ్యవస్థకు ఆధ్యులు పూజ్యులు అయ్యారన్నారు. దేశంలో సహకార వ్యవస్థకు పితామహుడు జవహర్ లాల్ నెహ్రూ అయితే, కృష్ణ జిల్లాలో భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆంధ్రాబ్యాంక్, కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్, ఆంధ్రా ఇన్సూరెన్స్ కంపెనీ స్థాపించి మూడు సంస్థలను ఉజ్వల స్థితికి తీసుకెళ్లి, వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఆయన స్థాపించిన కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నేడు దేశంలో సహకార రంగంలో 3-5 స్థానాల్లో ఉందన్నారు. ఇంతటి మహోన్నత వ్యవస్థను కాపాడగల సమర్థత మహోన్నత వ్యక్తి నెట్టెం రఘురాంకే సాధ్యం అని గుర్తించి కూటమి ప్రభుత్వంలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తాజాగా నియమితులు అయిన సొసైటీ అధ్యక్షులు అప్రమత్తంగా రైతులకు సేవ చేయాలని, సొసైటీల స్థితిని మరింతగా మెరుగు పర్చాలని కోరారు. రాబోయే సహకార సంఘ ఎన్నికల్లో గెలుపు సాధించే స్థాయిలో రైతులకు చేరువై సేవ చేయాలని పిలుపునిచ్చారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంకును దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పని చేస్తామన్నారు. కేడీసీసీ బ్యాంక్ స్థాపించిన నాటి నుంచి నేటివరకు లాభాలబాటలోనే ఉందన్నారు. కేడీసీసీ బ్యాంకును మరింతగా అభివృద్ధి చేసి రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం రైతులకు రైతు నేస్తం, దీర్ఘ కాలిక రుణాలు రూ.1,54,77,000లు మంజూరు చెక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), ఆప్కాబ్ జనరల్ మేనేజర్ పీఎస్ మణి, కేడీసీసీ బ్యాంకు సీఈఓ ఏ.శ్యాం మనోహర్, ఏజీఎం బొడ్డు గణేష్ కుమార్, కేడీసీసీ బ్యాంక్ చల్లపల్లి శాఖ చీఫ్ మేనేజర్ యలవర్తి నగరాజ కుమారి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ,పిఏసిఎస్ సిఈఓ లు,చల్లపల్లి రైతులు, కేడీసీసీబీ సిబ్బంది, సొసైటీల సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్లూరి కి వైశ్య రత్న జాతీయ సేవా పురస్కారం



**పెడన,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు (కేసిటి) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరొక అరుదైన అత్యున్నత గౌరవం వైశ్యరత్న జాతీయ సేవా పురస్కారం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సంస్థ వ్యవస్థాపకులు కాంపల్లి సత్యనారాయణ హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్వర్ణ గిరి దేవాలయం ఫౌండర్ చైర్మన్ మానేపల్లి రామారావు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత తదితరులు డా. కొల్లూరి ని దృశ్యాలువాతో సత్కరించి ప్రశంసా పత్రంతో పాటు అవార్డును అందజేశారు. డా. కొల్లూరి గత నాలుగు దశాబ్దాలపైగా వివిధ ఆర్యవైశ్య సంస్థల ఆధ్వర్యంలో తన సొంత నిధులతో పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు ఎనలేని సేవలను అందించి ఇతర సామాజిక వర్గాలకు ఆదర్శంగా నిలిచి మావి కులపరమైన సంఘాలు కాదు ఇవి ఒక స్వచ్ఛంద సేవా సంస్థలు అని ప్రతి ఆర్యవైశ్యుడు గర్వంగా చెప్పుకునే స్థాయికి తీసుకెళ్లిన డా. కొల్లూరికి వైశ్యరత్న జాతీయ సేవా పురస్కారం లభించింది. కోస్తా ఆంధ్రాలో సేవా రంగంలో వైశ్యరత్న జాతీయ అత్యుత్తమ సేవా పురస్కారం అందుకున్న ఒకే ఒక్కడు కొల్లూరి కావడం విశేషం. ఈ సందర్భంగా హైదరాబాద్ బ్రాహ్మణ మహిళా సేవా వాహిని మహిళా నాయకురాలు తిరుమల వింజమూరి సంధ్యారాణి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వరప్రసాదరావు కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అధికార ప్రతినిధి చిట్టూరి పశుపతినాథ్ బాబు కృష్ణాజిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం ఉపాధ్యక్షులు చిలకల బాలాజీ పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేశ శ్రీనివాస్ పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఆర్యవైశ్య యువజన నాయకులు ఇమ్మడి మంగమోహన్ కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ పేడను పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు తదితరులు డా. కొల్లూరికి అభినందనలు తెలియజేశారు.

# ఆరోగ్యానికి మించిన సంపద లేదు

**-అరిగిలవారిపల్లెలో ఉచిత మెగా వైద్య శిబిరం : మణి యాదవ్**



**చంద్రగిరి,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఆరోగ్యానికి మించిన సంపద లేదు,ఎన్ని కోట్ల రూపాయల ఆస్తులున్న,ఎంతమంది బంధువులు ఉన్న,మనిషి ఆరోగ్యానికి మించింది లేదని అందులో భాగంగానే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని ఎస్వి జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్ అన్నారు. ఆదివారం ఉదయం చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతీ, అరిగిలవారిపల్లె గ్రామంలో నరేంద్ర హాస్పిటల్ వారు మణియాదవ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వి జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర హాస్పిటల్ ఉచిత వైద్య సేవలను అరిగిలవారిపల్లె గ్రామంలో అందించడం సంతోషమన్నారు. ఈ వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యపరంగా తమ సమస్యలను డాక్టర్ల దృష్టికి తీసుకువచ్చి ఉచిత వైద్య సేవలను పొందడం సంతోషం అన్నారు. వైద్య శిబిరంలో,బిపి,షుగర్,ఎముకలు,కీళ్ల నొప్పులు, జనరల్ మెడిసిన్,తదితర వైద్య సేవలు అందించారన్నారు. తీవ్రమైన సమస్యలు ఉన్న వారిని తిరుపతి లోని నరేంద్ర ఆసుపత్రికి తీసుకెళ్లి ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలను అందిస్తామని నరేంద్ర హాస్పిటల్ డాక్టర్స్ తెలియజేశారని మణియాదవ్ అన్నారు. అలా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఉన్న వారి కోసం సోమవారం తమ వాహనముతో తీసుకెళ్లి ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని ఆరోగ్యం పూర్తిగా నయమైన తరువాత తిరిగి అరిగిలవారిపల్లె గ్రామానికి పంపుతామన్నారు. గ్రామాలలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలకు,ఎంతో ఉపయోగంగా ఉంటుందని మణి యాదవ్ అన్నారు. తమ గ్రామంలో ప్రతి సంవత్సరం ఉచిత వైద్య శిబిరాలను తాము నిర్వహిస్తున్నామని,అందులో భాగముగా మా కోరిక మేరకు డాక్టర్ నరేంద్ర తమ నరేంద్ర హాస్పిటల్ చే వైద్య బృందం మన గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి,ఉచితంగా మందులను పంపిణీ చేశారన్నారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజలనుంచి విశేష స్పందన లబించింది. ఈ వైద్య శిబిరంలో చంద్రగిరి మండలం వైస్ యంపిపి బొజ్జా వెంకటరత్నం,వైద్య శిబిరం నిర్వహులు పానేటి చెంగల్రాయులు, నరేంద్ర హాస్పిటల్ డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ మౌనిక,శ్రీకాంత్, పిఆర్ఓ పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించండి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర కిరణ్**



**నందిగామ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్లోని మాజీ ముఖ్యమంత్రి,దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని కావాలనే దురుద్దేశం తో ఈ నెల 7 వ తేదీ అర్ధ రాత్రి అక్రమంగా తొలగించటము పై నిరసన తెలియచేస్తూ రెవిన్యూ డివిజనల్ అధికారి కి స్థానిక నాయకులతో కలసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న విగ్రహా రాజకీయాలును కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తొలగించిన వైయస్సార్ విగ్రహాన్ని తక్షణమే పునః ప్రతిష్టించాలని డిమాండ్ చేస్తూ ఆ మేరకు ఆర్డిఓ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజక ఇన్ ఛార్జ మంద వజ్రయ్య,రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు వల్లిబోయిన గురునాధం,విజయవాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేపాల మోహనరావు,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ పాలేటి సతీష్,మండల పార్టీ అధ్యక్షులు గోపు నరేంద్ర,తోట గోపాల్రావు, కొట్టూరు రవిబాబు, మన్నెం వెంకటేశ్వరరావు మరియు నాయకులు గింజుపల్లిఅనిల్ కుమార్ ,పెసరమల్లి శ్యామ్ బాబు,కనకపూడి వెంకటేశ్వరరావు, పొల్ల అంతయ్య,వరదబోయిన చిట్టిబాబు,వేల్పుల శ్రీహరి, సిమ్మసర్తి శ్రీనివాసరావు,అక్కల ప్రసాద్ మరియు చెరుకు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# కంకటావ పి ఎ సి ఎస్ అధ్యక్షునిగా సుంకర



**పెడన,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలంలోని కంకటావ పి ఎ సి ఎస్ అధ్యక్షునిగా సుంకర రవీంద్రనాద్ ఠాగూర్ నియమితులయ్యారు. ఈ మేరకు సహకార శాఖ ఉత్తర్వులు జరీచేసింది. మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద వ్యాస్ సూచన మేరకు శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ఈ నియామకాన్ని జరిపారు. తనకు ఈ పదవి లభించడానికి సహకరించిన కాగిత బూరగడ్డ లకు సుంకర కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా అయన వార్తప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

# తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశం



**తిరువూరు,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఇండియా కూటమి నాయకులు ప్రజాస్వామ్య పద్ధతిలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, అఖిలేష్ యాదవ్ తో సహా అనేక పార్టీలకు చెందిన ఎంపీలు అందరూ పార్లమెంటు భవన్ నుండి మార్చ్ గా ఎన్నికల కమిషన్ కార్యాలయం కు బయలుదేరి వెళుతుండగా మార్గమధ్యంలో ఢిల్లీ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయటాన్ని పట్టి చూస్తే మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా నియంత్రణ పాలనలో ఉన్నామా అనేది ప్రజలే గుర్తుతెరగాలని తిరువూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాష్ రావు, తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గంజా కృష్ణమోహన్, బీసీ సెల్ తిరువూరు మండల నాయకులు జీడిమల్ల బాలు, కృష్ణాజిల్లా డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి కొత్తగుండ్ల గోపాలకృష్ణ తదితరులు పాల్గొని అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ, ఈ అక్రమ అరెస్టులు ఓం మంత్రివర్యులు అమిత్ షా,ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ కను సన్నలలో జరిగిందని, ఎక్కడ వీళ్ళ యొక్క 2024 పార్లమెంట్ ఎన్నికల్లో జరిగినటు వంటి ఓటు మోసము ఎన్నికల కమిషన్ దగ్గర బయట పడుతుందోనని, అదేవిధంగా బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎస్.ఐ.ఆర్. పేరుతో ఓటరు జాబితాలను తారుమారు చేయటానికి నిరసిస్తూ ర్యాలీగా బయలుదేరి ప్రజాస్వామ్య యుతముగా నిరసన తెలియజేయుటకు బయలుదేరిన పార్లమెంట్ లోని ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే ,ప్రియాంక గాంధీ ,అఖిలేష్ యాదవ్ తో పాటుగా అనేకమంది ఇండియా కూటమిలోని పార్లమెంట్ సభ్యులను అక్రమముగా అరెస్టు చేయటాన్ని పట్టి అర్థమవుతుందని, ఇది పిరికిపందల చర్యని తీవ్రంగా ఖండిస్తూ, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తన స్థాయిని మరిచి, తనకు రాజకీయ బిక్ష పెట్టిన గాంధీ కుటుంబ వారసుడైన,రాహుల్ గాంధీపై సెటైర్లు వేసే అంత స్థాయి ఈ మాజీ ముఖ్యమంత్రి,ఈ చెప్పులు పార్టీ నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి ది కాదని గుర్తు ఎరిగితే మంచిదని, ఆయన్ను ఎప్పుడో ప్రజలు మర్చిపోయారని,అది తెలుసుకొని నడుచుకుంటే కిరణ్ కుమార్ రెడ్డి గారికి మంచిదని హితవు పలికినారు.

# బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి: ఎం అర్ ఓ మురళీ కృష్ణ



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఏం అర్ ఓ బి.మురళీ కృష్ణ , ఎం డి ఓ త్రినాథ రావు అధ్యక్షతన P4 అవగాహన సదస్సు బాపులపాడు మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగింది. బాపులపాడు మండలం లో మొత్తం 4083 బంగారు కుటుంబాలుగా ఎంపిక చేశారు..1929 కుటుంబాలను దత్తత తీసుకొనగా మిగిలిన కుటుంబాలు తీసుకోవాటానికి పారిశ్రామిక వేత్తలు, గ్రామాలలో నాయకులు ముందుకు రావాలని ఎం అర్ ఓ కోరారు. కూటమి ప్రభుత్వ నాయకులను బంగారు కుటుంబాలుగా ఎంపిక అయిన వారికి కనీస అవసరాలు తీర్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల ఫైనాన్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ , మండల పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు, పుట్టా సురేష్, మొవ్వా వెంకటేశ్వరరావు,అక్కినేని కృష్ణాజి, మల్లవల్లి పి ఎ సి ఎస్ చైర్మన్ జాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# వార్డు కన్వీనర్లను, కో కన్వీనర్లు ను అభినందించిన టీ.డి.పి నేత చింతల



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 11 (వార్తాప్రభ) :** వార్డు కన్వీనర్లను కో కన్వీనర్లు ను అభినందించిన పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, జగ్గయ్యపేట నియోజవర్గ స్థాయిలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని పెనుగంచి ప్రోలు గ్రామం లో విజయవంతంగా పూర్తి చేసినందుకు వార్డు కన్వీనర్లను కోకన్వీనర్లను క్లస్టర్ ఇంచార్జ చుంచు రమేష్ తో కలిసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య వారిని శాలువాతో సత్కరించి స్వీట్లు పంచి నా రు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి మాజీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు మండల సమాఖ్య అధ్యక్షురాలు కర్లకోటేశ్వరి నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు,నల్లమనేని తిరుపతిరావు, హై స్కూల్ చైర్మన్ సముద్రాల రామారావు,మహమ్మద్ ఆజాద్,గుగులోతు రమేష్ ,ప్రసాద్ మాస్టారు,ముండ్లపాటి రాము, నల్లమనేని కొండ,నూతలపాటి కృష్ణ, మాదినేని వెంకట్రావు,మాదినేని విక్రం,దేవరశెట్టి రాంబాబు,రేగొండ రవి,చల్లా గోపాలరావు, ముసిబొయిన కృష్ణ, కోట,సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



సెంట్రల్ నియోజకవర్గం లోని మహిళలకు స్వయం ఉపాధి ఉండాలి అనే మంచి ఆలోచనతో సెంట్రల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బోండా ఉమ అన్నయ్య కుట్టు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి, ప్రతి మహిళ ఇంటిని దిద్దె ఇల్లాలు గానే కాకుండా కుటుంబ భారం లో కూడా పాలుపంచుకునే విధంగా మహిళలు ఉండాలనే ఆలోచనతో మహిళకు శిక్షణ ఇప్పించడం జరిగింది

**-విజయవాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :**

# గోమాత పార్థివ దేహానికి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు.



**చల్లపల్లి/అవనిగడ్డ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** గత కొన్నేళ్లుగా అత్యంత భక్తి శ్రద్ధలతో సాకిన గోమాత ఆకస్మికంగా మృతిచెందడంతో యజమాని కుటుంబం గోమాత పార్థివ దేహానికి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించిన ఘటన కృష్ణా జిల్లా చల్లపల్లిలో జరిగింది. వేముల శ్రీనివాసరావు (పంచాయతీ శ్రీను) పశుపోషణ పై మక్కువతో గత కొన్నేళ్లుగా ఒంగోలు జాతికి చెందిన గోవును సాకుతున్నాడు. యజమానితో మమకారం పెంచుకున్న గోమాత కుటుంబ సభ్యులలో ఒకటిగా కలిసిపోయింది. హఠాత్తుగా గోమాత మృత్యువాత పడడంతో తల్లడిల్లిన యజమాని శ్రీనివాసరావు కుటుంబం గోమాత పార్థివ దేహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి ఊరేగింపు చేసి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. గోమాత పార్థివ దేహానికి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించడం పట్ల పలువురు పశుపోషకులు, సనాతన ధర్మ అభిమానులు, స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.

# దివ్యాంగుల సమస్యలపై వినతిపత్రం అందజేత



**మార్కాపురం,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** మార్కాపురం సబ్ కలెక్టర్ వారి క్యాంప్ క్లర్క్ సుబ్బారావు కి దివ్యాంగుల సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటంరాజు దేవస్థానం కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చెన్న వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ బీసీ నాయకులు, జాతీయ నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘ కార్యదర్శి పాలెం చెంచయ్య, మాజీ సైనికుల ఉద్యోగుల సంఘం నాయకులు ముర్రిబోయిన చిన్నయ్య, బీసీ ఉపాధ్యాయ సంఘం నాయకులు వంకేశ్వరం శ్రీనివాసులు, బీసీ రజక సంఘ నాయకులు రాచకొండ శ్రీనివాసులు యాదవ్, సంఘ నాయకులు చింతలపూడి పెద్దిరాజు యాదవ్, బిట్టగాయల సుబ్బయ్య యాదవ్, రాంబాబు ముదిరాజ్, కోటి ముదిరాజ్, వీరా, నాగం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188